ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H. 543

ఉదయం ★★★ Telephone: 74212, 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక మాసానికి	5-50	6-25
మూడు మాసాలకు	16-50	18-25
ఆరు మాసాలకు	32-25	36-50
సంవత్సరానికి	64-50	73-00

సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రజ్యోతి", పో.బా. నెం. 712, విజయవాడ-10

ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం! వారం వారం తప్పక చదవండి.
★
వెల : 50 పైసలు

122884

సంపుటి 13 : : సంచిక 204 | విజయవాడ, ఫిబ్రవరి 2, 1973 శుక్రవారం | 6 పేజీలు : : 18 పైసలు Inclusive of Excise Duty

విజయవాడలో ఆంధ్ర మహిళల అపూర్వ ప్రదర్శన

"జై ఆంధ్ర", "సి.ఆర్.పి. గో బ్యాక్" నినాదాలతో సుమారు 5 మైళ్ళ పొడవున రెండు లక్షల మంది ఊరేగింపు

పెక్కు పరిసర గ్రామాల నుంచి వచ్చిన ప్రమదలతో కలకలలాడిన పి. డబ్ల్యు. డి. గ్రౌండ్స్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, ఫిబ్రవరి 1—

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోరుతూ నేటి మధ్యాహ్నం ఇక్కడ పి. డబ్ల్యు. డి. గ్రౌండ్స్ నుంచి మహిళలు బ్రహ్మాండమైన ఊరేగింపుచేశారు. సుమారు రెండు లక్షల మంది మహిళలతో ప్రారంభమైన ఊరేగింపు గ్రౌండ్స్ నుంచి బయటకు వెళ్లడానికి రెండున్నర గంటలకాలం పట్టింది.

ఊరేగింపు అగ్రభాగం వన్‌టౌన్‌లోని కొత్తపేటకు చేరుకున్నప్పుడు, ఊరేగింపు చివరి భాగం గాంధీనగరంలోని అలంకార్‌టాకీస్ సమీపాన వంతెనవద్దవుంది. ఊరేగింపులో పట్టణ మహిళలతోపాటు పెక్కు చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన స్త్రీలు కూడా పాల్గొన్నారు.

పహస్రవృత్తులకు చెందిన సమస్తవర్గాల మహిళలు రంగురంగుల చీరలతో, వాలతో ఎపుపు రుంకుమలతో కనులపండుగగా వచ్చి ఈ ఊరేగింపులో పాల్గొన్నారు.

"జై! ఆంధ్ర"
"జై! తెలంగాణా"

వారు ఊరేగింపులో "జై ఆంధ్ర" "జై తెలంగాణా" నినాదాలతో పాటు, "మూర్తి మూర్దాబాద్" "ఇందిరా గాంధి దాన్ దాన్", "సి. ఆర్. పి. గో బ్యాక్", "వీరకాలానికి జోహార్లు" అన్న నినాదాలు కూడా చేశారు.

విజయవాడ పట్టణంలోని మహిళ లేగాక, చుట్టుపట్ల గ్రామాలనుంచి కూడా వృద్ధాంగనలు, బాలికలు అనే విచక్షణ లేకుండా వేలాది మంది పూరేగింపు గ్రౌండ్స్‌నుంచి కదలిపోయేవరకు, చివరివరకు వచ్చి చేరుతూనేవున్నారు.

పి.డబ్ల్యు.డి. గ్రౌండ్స్ మహిళలతో కిటకిటలాడిపోయింది.

వివిధ వృత్తులకుచెందిన మహిళలు, ఇంతవరకు ఎండపొడ ఎరుగనివారితో సహా మండుటెండలో చెమటలు తుడుచుకుంటూ నినాదాలు చేసుకుంటూ ముందడుగు వేశారు.

పట్టణంలోని గెజిటెడ్ ఉద్యోగుల భార్యలు, ఉపాధ్యాయినులు, లెక్చరర్లు, విద్యార్థినులు, ఎన్. జి. ఓ. ల భార్యలు, అమితోత్సాహంతో పట్టుదలతో కదలి వస్తున్న కదలి తరంగాలలా విజయవాడ వీధులలో పూరేగింపుగా సాగారు.

సుశిక్షితులైన మహిళా కార్యకర్తలు రెండు వరుసలలో వీరిని నడిపిస్తూ, ఊరేగింపును ముందుకు తీసుకువెళ్ళారు.

ముఖ్యంగా ప్రధాని ఇందిర నేడు స్వయంగా విజయవాడ వచ్చి, బహిరంగసభ పెట్టినా, ఇంతమంది రాజాలరని కొందరు కాంగ్రెస్ నాయకులు కూడా వ్యాఖ్యానిస్తున్నారు.

ఇటీవల సి. ఆర్. పి. దళాలు పట్టణంలో జరిపిన దౌష్ట్యాలకు, దురంతాలకు ప్రతీకారమా ఇది అన్నట్లు ఎక్కడికక్కడ, ఎప్పటికప్పుడు, మహిళాప్రజంతిలా మహిళలు కదలివస్తూ, పూరేగింపులో పాల్గొంటున్నారు. పూరేగింపులో మహిళా డాక్టర్లు, నర్సులు కూడా పాల్గొన్నారు. గర్భవతులు కూడా పాల్గొన్నారు.

కదిలింది మహిళా లోకం. ఇట్లు వచ్చిన కాలు బయట పెట్టని అసూర్యంపశ్యలు, కారులోనే కాని కాలు కింద పెట్టని సుకుమారలైన వంపన్న స్త్రీలు, మేరి మునుగులతో తరతరన పిల్లలతో మధ్య తరగతి మహిళలు అందరూ కదిలారు.

వీరూ, వారని లేకుండా, తరతమ భేదాలు లేకుండా, వర్గ, వర్ణ విచక్షణ లేకుండా, పేదా, గొప్పా తారతమ్యం మరచి, అందరూ ఒక్కటై, ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనకై దీక్ష తమవదనాలలో ప్రతిఫలిస్తుండగా కనులవండువుగా, నిండుగా, కదిలి ప్రజా ఉద్యమాన్ని పరవళ్ళు తొక్కించారు.

మూడుసంవత్సరాల ముక్కువత్సరాలని పావలనుంచి ఎనభై సంవత్సరాల ముదివగ్గుదాకా ఊరేగింపులో పాల్గొన్నారు, పంకల్లో పిల్లలు, ముఖంలో ఉత్సాహాన్ని నింపుకొని నిండుగా సాగారు. గుజరాతీ స్త్రీలు, గుజరాతీభాషలో నినాదాలు చేసుంటే ఆంధ్రదేశం నడిబొడ్డున, మహిళా సమూహాలు. సముద్ర తీరంగాలలా అల్లనల్లన సాగుతుంటే ఇటువంటి ఊరేగింపు నా జీవితకాలంలో జరుగలేదు అని ఒక అనుభవజ్ఞుడు వ్యాఖ్యానించారు.

వలంటీర్లు ఊరేగింపుకు రెండువైపులా పట్టుదీరకు జరీఅంచులా ఓలాడి. దప్పిక గొన్నవారికి మంచినీరు అందించారు.

ఊరేగింపులో పాల్గొన్న వివిధ సంస్థల వివరాలు

విద్యార్థి కార్యాచరణ సంఘం మహిళా విభాగం, స్టూడెంట్స్ అసోసియేషన్ మహిళా విభాగం, పట్టణ కార్యాచరణ సమితి మహిళా విభాగం. ఆంధ్ర ప్రజా సంఘం మహిళా విభాగం, కొమ్మూరి సీతారావమ్మ పరివత్ హైస్కూలు, పటమట, మాంటిస్సోరి హైస్కూలు ఉపాధ్యాయ సంఘం, మహిళా విభాగం పటమట, భారత మహిళా మండలి, జై ఆంధ్ర సిరీస్ మహిళా విభాగం, పెరి

(మిగతా 2 వ పేజీలో)

మహిళా ప్రదర్శనలో విశేషం

విజయవాడ, ఫిబ్రవరి 1— ఈ రోజు ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన మహిళల ఊరేగింపులో ఒక విశేషం—

ప్రత్యేక తెలంగాణా కోరుతున్న తెలంగాణా ప్రజలపట్ల సంమీభావ మాతకంగా మహిళా ప్రదర్శకులు 'జై ఆంధ్ర' నినాదంతోపాటు, 'జై తెలంగాణా' నినాదం కూడా చేయడం.

ఊరేగింపు ఒక పాయింట్ నుంచి మరొక పాయింట్‌కు చేరుకోవడానికి గంటకాలం పట్టింది. నిమిషానికి 90 మంది చొప్పున రెండు వరుసలలో వెళ్లారు. గుజరాతీ మహిళలు గుజరాతీ భాషలో నినాదాలు చేశారు. వంతలో పిల్లల పిడుకొని వచ్చిన మహిళలు కూడా వున్నారు.

తెలంగాణా ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి అధ్యక్షుని బర్తరఫ్

హైదరాబాద్, ఫిబ్రవరి 1— క్రిమినల్ కేసులో వున్నాడన్న పోలీసు కమిషనర్ ఆరోపణపై తెలంగాణా ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి అధ్యక్షుడు శ్రీ ఆర్.పి. మూర్తిని ప్రస్తుత్వం ఉద్యోగం నుంచి తొలగించింది. ఈ ఉత్తర్వు నేటి నుంచి అమలులోకి వస్తుంది.

మహిళాప్రదర్శన చిత్రీకరణ

విజయవాడ, ఫిబ్రవరి 1—నేడు పట్టణంలో జరిగిన మహిళాప్రదర్శనను ప్రజాసమితి నుంచి వచ్చిన నవశక్తి ప్రొడక్షన్‌కు చెందిన నిర్మాత శ్రీ సి. గంగాధరరావు విజయ యూనిట్ సహకారంతో ఫిలిం తీశారు.

ప్రసిద్ధ చలనచిత్ర నిర్మాత శ్రీ బి. నాగిరెడ్డి సలహాసనుసరించి ఈ ఫిలిం నిర్మించారు.

పెండ్లిపిలుపు

బా॥ అల్లుడు చి॥ యరబర్ల శ్రీరామమూర్తి పుత్రుడు
చి॥ వెంకట సత్యనారాయణకు
విజయవాడ వా॥ శ్రీ నిడదవోలు లక్ష్మీవాగేశ్వరరావుగారి ప్రథమ పుత్రిక
చి॥ సౌ॥ లక్ష్మీవెంకటకనకదుర్గను

యిచ్చి విజయవాడ, గాంధీనగరం, రైస్ మిల్లర్సు అసోసియేషన్ హాలులో బుధవారం 7-2-73 రాత్రి గం॥ 9-37 లకు వివాహ మహోత్సవము జరుపుటకు పెద్దలు శుభముహూర్తము నిశ్చయించినారు. తంతి-తపాలా సౌకర్యములు సరిగా లేనందున దీనినే వ్యక్తిగత ఆహ్వానముగా బంధుమిత్రులు భావించి వివాహమునకు విచ్చేసి చిరంతీవులను ఆశీర్వదించ వేడ్తాను.

విజయవాడ-2, 1-2-1973. } దూళిపూడి శ్రీరాములు, (మేనేజరు, మీర్జాపురం అండ్ విజయపురి ఎస్టేట్సు.)

విజయవాడ రేడియో స్టేషన్

స్టూడియోలు మూతపడినందున రిలే ప్రసారాల కొనసాగింపు

విజయవాడ, ఫిబ్రవరి 1— కడచిన కొద్ది రోజులుగా ఉధృతంగా పికెటింగ్‌కు లోనైన స్థానిక ఆకాశవాణివద్ద పరిస్థితి నేడు ప్రశాంతంగా వున్నది. సి. ఆర్. పి. వారు స్టూడియో భవనాలకు అన్నివైపుల కాపలా వున్నారు. బందరురోడ్డునుంచి ఆకాశవాణి కేంద్రానికి వెళ్ళే రహదారిలో రాకపోకలను నిరోధిస్తూ పోలీసు అధికారులు కర్రలతో కంచె నిర్మించారు. దానివద్ద సి. ఆర్. పి వి కాపలా పెట్టారు. ఎదురుగా వున్నమ్మతోట నందులో ఒక లారీనిండా సి. ఆర్. పి. దళంవున్నది.

విజయవాడ కేంద్రం స్టూడియోలు విన్న మూగవోయాయి. రిలే ప్రసారాలు మాత్రం కొనసాగాయి. నేడు కూడా ఇదే పరిస్థితి కొనసాగింది. ప్రసారాలలో ఆకాశవాణి అని మాత్రమే ప్రకటిస్తున్నారుతప్ప అది ఏ స్టేషన్‌నుంచో ప్రకటించడంలేదు.

శ్రీ శంకరగిరి తిరుపతి పయనం

గుంటూరు, ఫిబ్రవరి 1— పార్లమెంటు సభ్యుడు శ్రీ శంకరగిరి నేటి ఉదయం ఇక్కడినుంచి బయలుదేరి తిరుపతి వెళ్ళారు.

అయన నిన్న రాత్రి ఇక్కడ ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి అధ్యక్షుడు శ్రీ బి. వి. సుబ్బారెడ్డితో చర్చలు జరిపారు.

ఎన్. జి. ఓ. ల. విద్యార్థుల నాయకులు కూడా ఇక్కడ శ్రీ శంకరగిరిని కలుసుకున్నారు.

శ్రీ శంకరగిరి ఒంగోలు, నెల్లూరులలో కూడా ఆగి ప్రజాప్రతినిధులను కలుసుకుంటారు.

బస్సు బోల్తాపడి ఒకరి మృతి

భద్రాచలం, ఫిబ్రవరి1— ఇక్కడకు రెండు కిలోమీటర్ల దూరంలో వికొత్తగూడెం వద్ద నేటి ఉదయం కూనవరం వెడుతున్న ప్రయాణికుల బస్సు బోల్తాపడగా ఒకరు చనిపోయారు. 15 మందికి తీవ్రంగా సుయాలు తగిలాయి.

ఇక్కడకు 60 కిలోమీటర్ల దూరంలోని పోతినపల్లి వద్ద కడచిన మంగళవారం ఇసుక బస్సాలు తీసుకువెడుతున్న లారీబోల్తాపడగా ముగ్గురు చనిపోయారని ఇక్కడకు అందుతున్న సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ఆదివారంనాడు ఢిల్లీలో ఆంధ్ర కాంగ్రెసు నాయకులతో కేంద్రం చర్చలు?

శ్రీ బి. వి. సుబ్బారెడ్డితో సంప్రతింపులకు శ్రీ బసిరెడ్డి మార్కాపురం పయనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 1—

ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతున్న ఆంధ్ర కాంగ్రెసు నాయకులతో కేంద్ర ప్రభుత్వం వచ్చే ఆదివారంనాడు ఢిల్లీలో చర్చలు జరుపవచ్చునని ఇక్కడకు సూచనలు అందాయి.

ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి ఉపాధ్యక్షుడు శ్రీ పి. బసిరెడ్డి నేడు మార్కాపురం వెళ్ళారు. ఢిల్లీ సంభాషణలలో తాము కొనవలసిన వైఖరిని గురించి శ్రీ బి. వి. సుబ్బారెడ్డితో చర్చించడానికి ఆయన మార్కాపురం వెళ్ళారు.

విధుల సేకరణకు ప్రస్తుతం హైదరాబాదులో వున్న ముగ్గురు మాజీ మంత్రులు శ్రీ మూర్తి రాజు, శ్రీ బల్లా సుబ్బారాయుడు, శ్రీ కె. గోపాల నాయుడు వెంటనే హైదరాబాద్ తిరిగి రావలసిందిగా ఇక్కడ వున్న ప్రత్యేక రాష్ట్రవాదులు కోరారు. ఢిల్లీ చర్చలలో గైకొనవలసిన వైఖరిపై సంప్రతింపులకు రావలసిందిగా వారిని కోరినట్లు తెలుస్తున్నది.

శ్రీ జె. వెంగళరావు ఢిల్లీ పయనం

మాజీ మంత్రి శ్రీ జలగం వెంగళరావు విన్న నాయంత్రం ఇక్కడ నుంచి ఢిల్లీ వెళ్ళారు.

రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటి పరిణామాలు నాకు తీవ్రమైన ఆందోళనను కలిగిస్తున్నవి. ముల్కీ సమస్యవల్ల ప్రజలలో ఇరుపక్షాల వారిలో సహజమైన అపోహలు కలగడం బహుశా అనివార్యం కావచ్చు. కాని మనది బాధ్యతాయుతమైన ప్రజాస్వామిక వ్యవస్థ దీనిలో గట్టిగా మన లక్ష్యాన్ని ప్రకటించడానికి ప్రజాస్వామిక విధానం ఒక్కటే ఏకైక మార్గం. ఆంధ్రలోగాని. అస్సాంలోగాని, దేశంలో మరే ప్రాంతంలోగాని హింసాకాండ, ప్రభుత్వ ఆస్తుల విధ్వంసం వల్ల ఏ సమస్యా పరిష్కారం కాదు. పైగా అట్టి చర్యలు అసంతృప్తి, ద్వేషాలను రేకెత్తించి అసలు లక్ష్యసాధనకే అవరోధంగా పరిణమించగలవు ఇటువంటి పనులు దేశశ్రేయస్సుకు హానికరమైనవని నేను పదేపదే ఖండిస్తూనేఉన్నాను.

ఆంధ్రప్రదేశ్‌లో సాధ్యమైనంత త్వరలో సాధారణ ప్రశాంత పరిస్థితులు నెలకొనడం అవసరం. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు సంబంధించి తలయెత్తిన అన్ని సమస్యలను అన్ని కోణాలనుంచి జాగ్రత్తగా పరిశీలించవలసిన అవసరం వుంది. వాటిని గురించి చర్చించే సమయంలో ముందుగా ఎట్టి షరతులు, మినహాయింపులు లేకుండా, అన్ని అభిప్రాయాలను గురించి స్వేచ్ఛగా, నిర్మొహమాటంగా, కూలంకషంగా చర్చించుకోవడం అవసరం. మనం అనుసరిస్తున్న ప్రభుత్వ వ్యవస్థలో బెదిరింపులు, ఒత్తిడులు, బలప్రయోగంద్వారా ఒక నిర్ణయానికి వచ్చే ప్రసక్తి లేనేలేదు. అందువల్ల అన్ని రకాల అభిప్రాయాలను సావధానంగా విని, ప్రశాంతంగా విభేదాలను సర్దుబాటు చేసుకున్నప్పుడే, ఏ సమస్యకైనా సంతృప్తికరమైన, శాశ్వతమైన పరిష్కారం సాధించుకోగలం.

కార్మిక నాయకుడిగా నాకు గల అనుభవాన్నిబట్టి చర్చలకు సంబంధించినంత వరకు తుది మాట అంటూ ఏదీ లేదని దృఢంగా చెప్పగలను. చాలాకాలంగా ఇదే నా నిశ్చితమైన అభిప్రాయం. విశ్వాసంతో కూడిన పరిష్కారేచ్ఛ వుంటే పరిష్కార మార్గం సాధించగలమనే నా నమ్మకం. ఈ విషయంలో మన ప్రజల విజ్ఞతపట్ల కూడా నాకు దృఢమైన విశ్వాసం ఉన్నది.

1973 ఫిబ్రవరి 2 శుక్రవారం
శ్రీ వరీధావి నామ సంవత్సరం పుష్య బహుళ చతుర్దశి
చతుర్దశి: మ॥ 2–03 ఉత్తరాషాఢ: సా॥ 6–07
వర్జ్యం: రా॥ 10–20 నుంచి 12–01 వరకు

• • • •

1973 ఫిబ్రవరి 3 శనివారం
శ్రీ వరీధావి నామ సంవత్సరం పుష్య అమావాస్య
అమావాస్య: మ॥ 2–53 శ్రవణం: రా॥ 7–23
వర్జ్యం: రా॥ 11–31 నుంచి 1–10 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

ఒక సూచన

ఈనాటి మనదేశ వ్యవస్థలో—ప్రజాస్వామ్య వ్యవస్థలో అది ఏ లక్ష్య సాధనకోసం ఏ ప్రజోద్యమమైనా, దౌర్జన్యచర్యలు, విధ్వంసక చర్యలు ఎంతమాత్రం తగవు. కాగా, ప్రాణనష్టానికి దారితీయగల చర్యలు మొదలే తగవు.

అయినా, రైలుపట్టాల ఫిష్‌ప్లేట్లను తొలగించడం, స్లీపర్లను కాల్చివేయడం, సిగ్నలింగ్ పరికరాలను ధ్వంసం చేయడం మొదలైన చర్యలకు కొందరు ఈనాడు మన రాష్ట్రంలో వెనుదీయడంలేదు. ఇట్టివాటిలో సరికొత్తది విజయవాడ—వాల్తేర్ సెక్షన్‌లో తేలప్రోలు—గన్నవరం స్టేషన్‌లమధ్య రైలు పట్టాలపై ఒక టెలిగ్రాఫ్ స్తంభాన్ని పడవేసి, అది కనబడకుండా ఆకులతో, రెమ్మలతో కప్పిపెట్టడం! మృదువుగా చెప్పాలంటే, ఇది అతి ఘోరచర్య.

డ్రయివరు మెలకువగా వుండబట్టిగాని, లేకపోతే ఈ చర్యకారణంగా హౌరా–హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ పెట్టెలు బోల్తాపడిపోయేవే, ఎంతో ప్రాణనష్టం జరిగివుండేదే!

ఈ రైలులో ప్రయాణం చేస్తున్నవారు ప్రత్యేకాంధ్ర నిర్మాణానికి వ్యతిరేకులుకారు; ఈ విభజనోద్యమంతో వారికి ఎట్టి సంబంధం లేదు; బహుశా వారిలో పెక్కుమంది ఇతర రాష్ట్రాలవారు, తమ పనులపై తాము వెడుతున్నవారు. పైగా, వారిలో ఎందరో వృద్ధులు, స్త్రీలు, శిశువులు వుండివుండవచ్చు. ఇంతేకాదు. వారిలో రాష్ట్ర విభజనను కోరుతున్నవారు నూటికి కొందరు వుండివుండవచ్చు.

అదృష్టవశాన కొద్దిలో ప్రమాదం తప్పిపోయిందికాని, లేకపోతే ఎందరు అమాయకుల ప్రాణాలను కోల్పోయి వుండేవారో! ఎన్ని కుటుంబాలు చితికిపోయేవో! ఎందరు దిక్కులేని పక్షులుగా మిగిలేవారో! ఈ విషయాన్ని తలచుకుంటేనే గుండెలు జలదరిస్తున్నాయి!!

రాష్ట్ర విభజనోద్యమ నిర్వాహకులకు ఈ విధమైన ఘోరచర్యలతో ఎట్టి సంబంధం లేకపోవచ్చు. ఎవరో కొందరు సంఘ విద్రోహులు వాటికి బాధ్యులు కావచ్చు. కొందరు అనుమానిస్తున్నట్టు, నక్సలైట్లుకు వాటితో ప్రత్యక్ష సంబంధం వుండవచ్చు.

ఏమైనా, ఇట్టి సంఘటనలు కొంతకాలంగా కొనసాగుతున్నందున, వీటిని అరికట్టడం విభజనోద్యమ నాయకులకు సాధ్యం కాకపోతున్నట్టు కానవస్తున్నందున, విభజనకై ఆందోళన చేస్తున్నవారు వాటిని ఆపుచేయడం విషయమై ఆలోచించవలదా?

విభజనోద్యమ నాయకులొకరు కొద్ది రోజులక్రితం మాకొక లేఖ వ్రాస్తూ, "పిలైనంత వరకు ఉద్యమాన్ని శాంతిమార్గపు పరిధిని దాటిపోనివ్వకుండా ప్రయత్నిస్తున్నాము" అని దానిలో పేర్కొన్నారు. మరి కొన్ని వాక్యాల తర్వాత "ఇంత మహోద్యమంలో అడపా తడపా వుండే హింసాత్మక చర్యలను, సంఘటనలను అరికట్టలేము. అంటే అరికట్టవద్దని కాదు. అరికట్టాలని త్రికరణశుద్ధిగా, శాయశక్తులా ప్రయత్నం చేస్తాము" అని కూడా ఆయన నొక్కిచెప్పారు. అయితే, వారు "త్రికరణశుద్ధిగా, శాయశక్తులా" చేస్తున్న ప్రయత్నాలు ఏమంతగా ఫలించడం లేదని ఇటీవలి సంఘటనలు రుజువు చేస్తున్నాయి. ఇది ఈ నాయకులను పునరాలోచనకు తప్పక పురికొల్పాలి.

పైగా, చర్చలద్వారా సమస్యా పరిష్కారానికి ఇప్పుడు ఎంతగానో అవకాశాలు కానవస్తున్నాయి. రాష్ట్ర విభజన సమేతంగా అన్ని పరిష్కారమార్గాలను నిర్నిబంధంగా చర్చించడానికి కేంద్రప్రభుత్వ నాయకత్వం తన సన్నద్ధతను పదేపదే పునరుద్ఘాటిస్తున్నది. చర్చల ద్వారా లక్ష్యసాధనకు ఇప్పుడున్న సదవకాశాన్ని విడిచిపుచ్చడం విజ్ఞత కాబోదు.

వచ్చే ఆగస్టు 15 నాటికి పేదలకు ఇళ్ళ స్థలాలు

కాంగ్రెసుపార్టీ నిర్ణయాన్ని అమలుపరచగలమని ముఖ్యమంత్రుల స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1—

వచ్చే ఆగస్టు 15వ తేదీ నాటికి ఇళ్ళులేనివారికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలన్న పార్టీ నిర్ణయాన్ని అమలు జరపగలమని నిన్న ఇక్కడ జరిగిన కాంగ్రెసు నాయకుల సమావేశంలో ముఖ్యమంత్రులు హామీ నిచ్చారు.

పి.సి.సి. అధ్యక్షులు, కేంద్ర, రాష్ట్ర కాంగ్రెసు నాయకులు, ముఖ్యమంత్రులు హాజరైన సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాళ్‌శర్మ అధ్యక్షత వహించారు. ఈ సమావేశం ఎనిమిదిగంటలపాటు జరిగింది. ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సాయంత్రం సమావేశానికి మాత్రమే హాజరైనారు.

రాష్ట్రాలకు ఫక్రుద్దీన్ హామీ

గోధుమ వాణిజ్యాన్ని స్వాధీనం చేసుకొనవున్న రాష్ట్రాలకు అవసరమైన ఆర్థిక సహాయం చేయగలమని కేంద్ర వ్యవసాయ మంత్రి ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్ హామీ నిచ్చారు.

కేంద్రమంత్రులు మిగిలినవారు సమావేశం జరిగినంతసేపు సమావేశంలో పాల్గొన్నారు.

మహారాష్ట్ర, పంజాబ్, హరియానావంటి రాష్ట్రాలకు అట్టి సహాయం అవసరంలేదని ఆయన చెప్పారు.

భూసంస్కరణలు

భూసంస్కరణలు చేయడంలో రాష్ట్రాలు జాప్యం చేస్తున్నాయన్న అభిప్రాయాన్ని తొలగించడానికి కృషి చేయాలని శ్రీ అహమ్మద్ కోరారు.

శ్రీ చంద్రశేఖర్ విమర్శ

నిరుద్యోగాన్ని గురించి వివిధ అధికార సంస్థలు ఇస్తున్న సంఖ్యా వివరాలు పరస్పర విరుద్ధంగా వుంటున్నాయని యంగ్ టర్క్ నాయకుడు శ్రీ చంద్రశేఖర్ విమర్శించారు.

ఆహారధాన్యాల ఉత్పత్తి

దేశంలో ఆహార పరిస్థితి గురించి శ్రీ ఫక్రుద్దీన్ వివరిస్తూ ఇటీవల వర్షాలవల్ల ఈ ఏడాది ఆహారధాన్యాల ఉత్పత్తి ఎదిరోజుల్లకు పైగా వుంటుందని చెప్పారు.

వివిధ రాష్ట్రాలలో ఇప్పటివరకు ఎనిమిగి లక్షల కుటుంబాలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడం జరిగిందని పార్టీ కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ చెప్పారు.

కాంగ్రెసు నాయకుల సమావేశంలో గైకొన్న నిర్ణయాలు

1973 జూన్‌లోపుగా ప్రత్యేక రాష్ట్ర డివిజన్, జిల్లా స్థాయిలో రాజకీయ మహాసభలు జరగాలి.

2. పి. సి. సి.లు, విద్యార్థి, యువజన, కార్మిక సంఘాలను పునర్వ్యవస్థీకరించాలి.

3. అన్ని రాష్ట్రాలలోను సమన్వయ సంఘాలను ఏర్పాటుచేయాలి.

4. పార్టీ కార్యకర్తల శిక్షణకు ఏప్రిల్ 6 నుంచి 13 వ తేదీవరకు జాతీయ వారోత్సవాలను నిర్వహించాలి.

5. భూమిలేని పేదలకు సంఘం ఏర్పాటుకు పి. సి. సి. స్థాయిలో విభాగాలను ఏర్పాటు చేయాలి.

ఈ సమావేశంలో పెక్కుమంది పి. సి. సి. అధ్యక్షులు, బీహార్, రాజస్థాన్, జమ్ము, కాశ్మీర్, పంజాబ్ ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు శ్రీ చవాన్ శ్రీ డి. పి. ధార్, శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్, శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, శ్రీ పి. సుబ్రహ్మణ్యం ప్రభృతులు ప్రసంగించారు.

సి. ఆర్. పి. కి ప్రధాని ప్రశంసలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1— కేంద్ర రిజర్వ్ పోలీసు దళాల (సి. ఆర్. పి.) ధైర్య సాహసాలను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న ప్రశంసించారు.

దేశం మొత్తం మీద శాంతి భద్రతల సమస్యను ఈ దళాలు ధైర్యంతో, సహనంతో ఎదుర్కొంటున్నవని ఆమె ప్రశంసించారు.

ప్రజలు సి ఆర్.పి. వహించే క్లిష్టమైన పాత్రను మెచ్చుకోవాలని ఆమె కోరారు. అంతేగాని సి.ఆర్.పి పై దాడి చేయరాదని అన్నారు.

ప్రత్యేక రాష్ట్రం ప్రకటిస్తేనే కేంద్రంతో చర్చలు

మద్రాసులో శ్రీ గౌతు లచ్చన్న పునరుద్ఘాటన

మద్రాసు, ఫిబ్రవరి 1— ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు సమ్మతించేవరకు కేంద్రంతో చర్చలుజరిపే ప్రశ్న లేదని ఆంధ్ర ప్రజా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. లచ్చన్న నేడిక్కడ స్పష్టంచేశారు.

ఆయన నేడిక్కడ పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ కేంద్రంలో చర్చలు జరిగితే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు సంబంధించిన వివరాలను చర్చించడానికి మాత్రమే జరగాలని అన్నారు.

రాష్ట్ర విభజనతోసహా అన్ని సమస్యలపై అఖిలపక్ష సమావేశానికి కేంద్రం సిద్ధంగా వున్నదన్ని వచ్చిన వార్తలను గురించి ప్రస్తావించగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు అంగీకరి సేతప్ప అట్టి చర్చలు అర్థరహితమని శ్రీ లచ్చన్న అన్నారు.

ఆంధ్రలో కడపటన మూడు నెలలుగా జరుగుతున్న సంఘటనలను గురించి వివరిస్తూ కేంద్రం ఈ పరిస్థితివల్ల సరిగా వ్యవహరించలేకపోవడం, ప్రజావెల్లువను బలప్రయోగం ద్వారా అణచడానికి ప్రయత్నించడం వల్లనే ఆందోళన ఈ రూపం దాల్చినదని ఆయన వివరించారు.

ముల్కీ నిబంధనలు లేకుండా సమగ్ర రాష్ట్రం వుండాలన్న ఆందోళన ప్రధాని పంచసూత్ర పథకం వల్ల ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆందోళనగా మారినదని ఆయన అన్నారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు కేంద్రం సమ్మతించకపోతే అది "స్వతంత్ర ఆంధ్రప్రదేశ్" కావాలన్న ఆందోళనకు దారి తీయగలదని తాను భయపడుతున్నానని (శ్రీ) లచ్చన్న చెప్పారు.

అట్టి పరిస్థితి ఏర్పడకుండా చూడాలని శ్రీ లచ్చన్న అన్నారు.

ప్లెబిసైట్ జరగాలన్న ఆచార్య కృపలానీ చేసిన సూచనను గురించి ప్రస్తావిస్తూ అట్టి ప్లెబిసైట్ అయినా ఎన్నికల అసెంబ్లీని రద్దుచేసినతర్వాత తిరిగి అసెంబ్లీ ఎన్నికల రూపంలోనే వుండాలని శ్రీ లచ్చన్న చెప్పారు.

స్త్రీల ఊరేగింపు

(1వ పేజీ తరువాయి)

స్కూల్లూ కళాశాల విద్యార్థినులు, ఆంధ్ర మహిళా సదస్సు, ఆంధ్ర సంఘం, మహిళా విభాగం, పట్టణ కార్యాచరణ సమితి, గుడివాడ, అనుమూరు కాకాని బ్రిగేడ్, మహిళా విభాగం, సుహృన్మండలి గురజ, తాంపాపురం మహిళామండలి, శివాజీ కల్చరల్ అసోసియేషన్, గుణదల, గుజరాతీ మహిళామండలి, ఆంధ్రసేన మహిళామండలి, నిమ్మకూరు ఆంధ్రసేన, మహిళామండలి, గుడివాడ, గౌడ మహిళా సంఘం, మునిసిపల్ టీచర్స్ మహిళా విభాగం, మహిళామండలి, పటమట, కార్యాచరణ సమితి, మొఘల్రాజపురం, జాతీయ ఉపాధ్యాయసంఘం, మహిళా విభాగం, మహిళామండలి, పటమట, వీరసేన, మహిళామండలి, దుర్గాగ్రహారం, ఓర్మలా కాన్వెంటు, గాంధీ స్టూడెంట్సు అసోసియేషన్, లక్ష్మీనగర్, కొత్తపేట కాంగ్రెసు మహిళామండలి, కురుమద్దాలి మహిళామండలి, కాకాని బ్రిగేడ్ మహిళామండలి, అనుమూరు, కార్యాచరణ సమితి, కొత్తవరం, ఆంధ్ర ఐక్యవిద్యార్థుల సంఘం, లబ్బీపేట యంగ్ ముస్లిం అసోసియేషన్, మహిళా విభాగం, ఆంధ్రప్రజావాహిని, ఆంధ్రసేన, ఎరిపేడు, ఆంధ్ర ఐక్య విద్యార్థుల సంఘం, విజయవాడ, సుందరమ్మ గర్ల్స్ హైస్కూల్, ఆంధ్ర యువజన మహిళా విభాగం, బాపూజీ బాలసమాజ్, గివర్నరుపేట మాంటిస్సోరి మహిళా కళాశాల, ఆంధ్ర ప్రజావరిషత్, మహిళా మండలి, ఆంధ్ర మహిళామండలి, కుట్టు పనివారిల కేంద్రం, ట్రెండ్స్ కల్చరల్ యూనిట్, ఉక్కుకాకాని చౌక్, ఆంధ్ర యువవాహిని, రవి కల్చరల్ అసోసియేషన్ మాచవరం, గ్రామ కార్యాచరణ సమితి, ప్రసాదంపాడు రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగినులు, నివాస్ అజరయ్య హైస్కూలు విద్యార్థినులు, విద్యార్థి యువజన పరిషత్, మహిళా విభాగం, ఆంధ్ర వైద్య విద్యార్థినుల సంఘం, ఆంధ్రసేన మహిళామండలి, గాంధీనగరం, తేలప్రోలు రాజా హైస్కూలు విద్యార్థినులు, ఆంధ్ర ప్రజాసేవ సమితి, మహిళా విభాగం.

చీరాల తాలూకాలో హర్తాళ్: 60 బస్సులతో ఊరేగింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, ఫిబ్రవరి 1—ఒంగోలుజిల్లా బంద్ సందర్భంగా చీరాల తాలూకాలో నేడు పూర్తి హర్తాళ్ జరిగింది.

పోస్టాఫీసులు కూడా పూర్తిగా మూతపడినాయి.

60 బస్సులు, మహిళా మండలి సభ్యురాండ్రతో కూడిన నాల్గు బస్సులు నేటి ఉదయం ఇక్కడ నుంచి ఒంగోలుజిల్లా ఊరేగింపులో పాల్గొనడానికి బయలుదేరినాయి.

ఆంధ్రసేన సారథ్యం వహించిన ఈ ఊరేగింపులో శ్రీ యుతులు ప్రగడ కోటయ్య, వై. కె. రెడ్డి, టి. శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

అప్పికట్లలో స్త్రీలచే రైలు ఆపివేత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బాపట్ల, ఫిబ్రవరి 1— ఇక్కడికి అయిదుమైళ్ళ దూరంలోవున్న అప్పికట్లలో నాలుగు వందలమంది స్త్రీలు, వందమంది బాలబాలికలు నిన్న ఉదయం రైలుమార్గంపై బైఠాయించి, 39 టాటానగర్—మద్రాసు ఎక్స్‌ప్రెసును 115 నిమిషాలపాటు నిలిపివేశారు.

వారు జై ఆంధ్ర నినాదాన్ని ఆవిష్కరించి ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతూ నినాదాలు చేశారు.

సమాచారం అందగానే బాపట్ల మేజిస్ట్రేటు శ్రీ పావయ్య, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. నోముశేఖరరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. సూర్యనారాయణ సి. ఆర్. పి.తో హుటాహుటిన అక్కడికి వెళ్ళారు.

టాటానగర్ ఎక్స్‌ప్రెస్ వెళ్ళిన తర్వాత ఉద్యమకారులు రైలుపట్టాలపై బైఠాయింపును కొనసాగించారు. రైలుమార్గంపై నుంచి వైదొలగవలసినదని పోలీసులు కోరినా, వారు తిరస్కరించారు.

37 హౌరా–మద్రాసు ఎక్స్‌ప్రెసును కూడా ఆపివేశారు. తరువాత అధికారులు ఆ రైలును తెనాలికి త్రిప్పి పంపారు.

అప్పికట్ల సంఘటన వలితంగా 51. న్యూఢిల్లీ–మద్రాసు లింక్ ఎక్స్‌ప్రెసును బాపట్లలో మధ్యాహ్నం మూడు గంటల నుంచి నిలిపివేశారు.

ఎన్నిమార్లు పోలీసులు హెచ్చరికలు చేసిన ఆందోళనకారులు చలించక పోవడంతో, వారిని చెదర గొట్టడానికి సి.ఆర్.పి.కి ఉత్తర్వులు జారీచేయవలసి వచ్చింది. సి. ఆర్.పి. వారు లాఠీచార్జీ జరిపి, కొందరి వెంట తరిమి కొందరిని బలవంతంగా బయటకు తీసుకువెళ్ళారు.

60 మంది స్త్రీలను అరెస్టు చేశారు.

ఆంధ్ర ఉద్యమాన్ని అణచడానికి కుట్రలు

ప్రజలు అప్రమత్తులైవుండాలని రాజమండ్రిలో జనసంఘం నాయకుడు శ్రీ జూపూడి హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, ఫిబ్రవరి 1—

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రంకోసం ప్రస్తుతం ఆంధ్రప్రాంత మంతటా ఉవ్వెత్తున కొనసాగుతున్న ప్రజా ఉద్యమానికి వెన్నుపోటు పొడిచే కుట్రలు విస్తరంగా జరుగుతున్నాయని, ఇది కేవలం ప్రజలద్వారా ఉద్యమాన్ని చీల్చి అసలు లక్ష్యంపైపు దృష్టి లేకుండా చేయడానికి బలపెట్టిన వ్యూహామని జనసంఘం నాయకుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ నేడిక్కడ ప్రకటించారు.

ఆయన రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి నేడే విడుదలైనారు.

ఇక్కడి ఒక పబ్లికేషన్ల సమావేశంలో మాట్లాడుతూ అలా అన్నారు.

నేడు జరుగుతున్న ఉద్యమంలో అన్ని పార్టీలు, సంస్థలు, వివిధ వర్గాల ప్రజలు కలసి ఐకమత్యంతంగావుంటే ఇందిరా గాంధి రాజకీయ కుప్పిగంతులకు పంత కలుపుతూ ఒక కమ్యూనిస్టుపార్టీ, మాలకొకి ఎంధాలో మరొక కమ్యూనిస్టు పార్టీ వ్యవహరిస్తున్నాయని ఆయన అరోపించారు.

ముఖ్యమంత్రి పదవినుంచి శ్రీ పి. వి. నరసింహారావును తొలగించే ప్రజలను ప్రశాంతపరచవచ్చునని ఢిల్లీలో కాంగ్రెసు పెద్దలు భావిస్తున్నారని, అయితే ప్రజలకు శ్రీ పి. వి. లక్ష్యం కానేకాదని. ఆయన ఇందిరాగాంధి ఏజెంట్ అని శ్రీ జూపూడి ఆరోపించారు.

ఉన్నతాధికార సంఘాన్ని రద్దుచేయడం వల్ల పని ఏమీ జరుగలేదు అని ఆయన అన్నారు.

ఉద్యమాన్ని అణచివేయాలన్న అదేశం పొందే శ్రీ శరీన్ గవర్నరుకు సలహాదారుగా ఢిల్లీ నుంచి వచ్చారని, ఆ కుయుక్తిలో భాగంగానే ఎన్. జి. ఓ. లకు అశలు కల్పించి వారిలో చీలికలు తేవడానికి ప్రయత్నించారని, శ్రీ బి. బి; శ్రీ శ్రీనాథులు విడుదల అందుకు బలపెట్టినదేనని శ్రీ జూపూడి ఆరోపించారు.

ఉద్యమాన్ని మరింత చీల్చడానికి శ్రీ శంకరగిరి (రాష్ట్రపతి కుమారుడు)ని ఎంపించారని, అయితే తనకు అట్టి అశలాలు లేవని శ్రీ శంకరగిరి చెప్పుకొంటున్నారని కూడా జనసంఘం నాయకుడు విమర్శించారు.

అయితే శ్రీ శంకరగిరికి డిటెన్యూలతో ఇంటర్వ్యూలు నులభంగానే దొరికినవని, దీనిని బట్టి జైలు అధికారులకు అనుమతించవలసిందన్న అశలాలు వచ్చినట్టు స్పష్టమవుతున్నదని కూడా శ్రీ జూపూడి అన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డిని ఆంధ్ర ప్రాంతానికి అదే లక్ష్యంకోసమే పంపించారని, వారిరువురిని ఉద్యమం తారస్థాయిలో, క్లిష్టదశతో వుండగా వీళ్ళు కార్యదక్షతకు పంపించారని కూడా ఆరోపించారు.

ఉద్యమంలో దేశద్రోహులు, రౌడీలు వున్నారని కేంద్రం ఆరోపిస్తున్నదని కూడా ఆయన పేర్కొన్నారు.

ఆంధ్రులు వీటిలో పేటిని కిమించజాలరని అన్నారు.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మొదలైన కాంగ్రెసువారు ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితిలో పత్యక్షాలను స్వీకరించవలసిందిగా ఇచ్చిన పిలుపును తిరస్కరించి, తద్వారా ఉద్యమంలో పూర్తిగా భాగస్వాములు కాలేక పోయారని ఆరోపించారు.

మాజీ కాంగ్రెసు మంత్రులందరు తామంతా ప్రత్యేక వర్గంగా వుంటూ ప్రత్యేకత నిలుపుకొనాలని, ఈ విధంగా ఉద్యమం పలప్రదమైతే పరిణామ అనుభవించడానికి ప్రయత్నిస్తున్నారని కూడా శ్రీ జూపూడి ఆరోపించారు.

వారివల్ల ప్రజలు అప్రమత్తులై వుండి ఒక కంట కనిపెట్టి చూస్తూవుండాలని హెచ్చరించారు.

డి పెన్యూలను పిడుదలచేయడంలో కూడా ప్రభుత్వం ఎవత్తుచూపించినదని అన్నారు.

ప్రధాని ఇందిర ఆంధ్ర మహిళలు చెప్పినదానిని పని సముచితమైన సమాధానం ఇవ్వడానికికూడా లెక్కపెట్టలేదని, కవిసం మహిళా ప్రతినిధివర్గం సమర్పించిన వినతి పత్రాన్ని అయిన ఆమె చూడలేని సమర్థించారు.

పల్నాడుపాలనకు చిన్న చిన్న రాష్ట్రాలు వుండడమే మంచిదని. ఈ అభిప్రాయాన్నే నల్లూరు సభ్యులుగల కమిటి ప్రదువర్చినదని ఈ విషయంలో ముందుకు వచ్చింది జన సంఘం మాత్రమేనని అన్నారు.

ప్రస్తుత పరిణితులను దృష్టిలో వుంచుకొని ప్రత్యేకాంధ్ర ఉద్యమాన్ని ఉధృతం చేయవలసిన అవశ్యకతకలదని అన్నారు.

"నేవ తేదీలోగా రాష్ట్రం"

లేకుంటే ఉద్యమం తీవ్రం కాగలదని ఏలూరుపాడుసభలో శ్రీ సుబ్బరాజు హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఆకివీడు, ఫిబ్రవరి 1— "అయిదవ తేదీలోపుగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడకపోతే ఉద్యమాన్ని తీవ్ర స్థాయిలో చేయడానికి ప్రజలందరు ముందుకువచ్చి ప్రత్యేక రాష్ట్రం వచ్చేవరకు విశ్రమించకూడదు" అని ఇక్కడకు అయిదుమైళ్ళ దూరాన వున్న ఏలూరుపాడు గ్రామంలో నిన్న జరిగిన ప్రహ్మాండమైన బహిరంగసభలో శాసనసభ్యులు అట్టాలు శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు హెచ్చరించారు.

ఉద్యోగులు, గ్రామీణులు ఏర్పాటు చేసిన ఈ సభకు ఎందాయతీ సర్పంచ్ శ్రీ మంతెన అప్పలరాజు అధ్యక్షత వహించారు. టి. టి. డి. ఛైర్మన్ శ్రీ గొల్లరాజు రంగరాజు సభను ప్రారంభించారు.

శాసనసభ్యులు శ్రీ కె. విజయనరసింహరాజు, ఆకివీడు సమితి అధ్యక్షులు శ్రీ పి. వి. ఎల్. తిమ్మరాజు ప్రముఖ న్యాయవాది శ్రీ తాడిమళ్ళ జగన్నాథరావు, లెక్చరరు శ్రీ పి. వెంకట్రాజు, ఎన్. జి. ఓ. ల సంఘం కార్యదర్శి శ్రీ పిలిప్స్, వెటరనరీ డాక్టరు పి. భద్రిరాజు, శ్రీ కె. రామకృష్ణ, శ్రీ పిటూరి శ్రీరాములు, భీమవరం విద్యార్థి నాయకులు శ్రీ వసంతకుమార్ మొదలైనవారు ఎత్తైన ఆంధ్ర ప్రాముఖ్యతను వివరిస్తూ మాట్లాడారు.

డిటెన్యూలకు స్వాగతం

ఆకివీడు, ఫిబ్రవరి 1—ప్రత్యేక ఆంధ్రోద్యమ నాయకులు, ఆకివీడు ప్రముఖులు శ్రీ బొప్పెర పట్టాభిరామయ్య, శ్రీ మోటు ఎల్లి సత్యనారాయణరావు, మహ్మద్ ఖైసరు నిట్టు బెంగుళూరు వార్త,

లను అంతరంగిక భద్రతా చట్టంకింద అరెస్టుచేసి, ఇటీవల విడుదలచేసిన సందర్భంగా నిన్న వారి స్వగ్రామమైన ఆకివీడు గ్రామంలో, విద్యార్థి పక్షం అధ్వర్యాన గొప్ప ఊరేగింపు జరిపి, పొట్టి శ్రీరాములు విగ్రహంవద్దవున్న శిలాసంవద్ద వారిని సన్మానించారు.

వీరవాసరం

ఇటీవల వీరవాసరం వీరకాకాని చౌక్‌లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏకాన్ని శ్రీ వర్ధి వీడి వీరరాఘవులు ఎగురవేశారు.

ఐక్య కార్యాచరణ సమితివారి ఆధ్వర్యాన అమరవీరులకు జోహార్లర్పిస్తూ ప్రహ్మాండమైన ఊరేగింపు జరిగినది. సాయంత్రం శ్రీ మద్దాల భీమన్న అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. సభలో పెక్కుమంది ప్రముఖులు ఉపన్యసించారు.

పిన్నాకోడేరులో మొన్న శ్రీ వేలివెంటి సూర్యనారాయణ అధ్యక్షతన బహిరంగసభ జరిగినది.

గుంటూరు జిల్లా ఎడివత్తు ఛైర్మన్ శ్రీ కాను వెంకటరెడ్డి ప్రసంగిస్తూ, ప్రభుత్వాన్ని పూర్తిగా స్తంభింపచేయవలెనని, ప్రజలకు అనుమానం వచ్చిన లారీలను అపుచేయువలెనన్నారు.

శ్రీ గ్రంధి ఓరల్ కూడా ఉపన్యసించిన పిదప శ్రీ చెరుకుపాడు వెంకట సుబ్బారావు వందనసమర్పణతో సభ జయప్రదంగా ముగిసినది.

కన్నడ భాషాభివృద్ధికి 18 లక్షలు పైగా వ్యయంతో తలపెట్టిన సప్తమి కార్యక్రమాన్ని మైసూరు ప్రభుత్వం ఆమోదించినట్టు బెంగుళూరు వార్త.

జనవాక్కు

"కాలహరణం చేయక రాష్ట్రాన్ని విభజించండి"

ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలో నెలకొనివున్న మహోద్రిక్త పరిస్థితిలో ఒక్క క్షణాన్నికూడా వ్యయం చేయకుండా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు సూత్రప్రాయంగా ప్రధాని అంగీకరించడం వినా గత్యంతరం లేదన్నది నిస్సందేహం.

ప్రశాంత నెలకొంటున్నట్టు ఆకాశవాణి చేస్తున్న అసత్య ప్రచారాలు ప్రజలను రెచ్చగొట్టడానికి తోడ్పడుతున్నాయి.

ప్రశాంత పరిస్థితి ఏర్పడిన మీదట సమస్యను నిష్పాక్షికంగా పరిష్కరించవచ్చునంటున్నారు. మామూలు పరిస్థితులలో ఇది సమర్థనీయమైనప్పటికీ ప్రస్తుతం అట్టి మాదన విరుద్ధకం. ముందు బండి, వెనుక గుఱ్ఱం పెట్టిన చందం కాగలదు.

సమస్య పరిష్కారం విప్లవం విరోధ్వంసం, సత్వర నిర్ణయం ఒక్కటే. జరగవలసినది, కావలసినది.

ఆంధ్రులకు ఏ న్యాయం జరుగవలెనన్నా ఎన్నో కడ గండ్లకు లోనై భగీరథయత్నం చేయవలసి వస్తున్నది. భాషాప్రయుక్త రాష్ట్ర సిద్ధాంతం కాంగ్రెసు వారు ఆమోదించిన ఎన్ని సందర్భాలకోగాని మద్రాసునుంచి ఆంధ్రను విడదీయడం జరగలేదు. అదిన్నీ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఆత్మబలిదానం తరువాత కాని. ఆనాడు ఒక్కుమ్మడిగా ప్రజ్వరిల్లిన దౌర్జన్యకాండ అంతరించి ప్రశాంత పరిస్థితులు ఏర్పడక పూర్వమే ఆంధ్రుల మనోభావాలను గ్రహించి వెంటనే ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు అప్పటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అంగీకరించలేదా!

మూడు నెలలనుంచి కవి. పిని ఎడుగని విధంగా మహోధృతంగా సాగుతున్న ప్రజోద్యమాన్ని, వాటిని నిర్లక్ష్యం చేయడం వేటి ప్రధానికి తగదు.

కేంద్ర నాయకత్వం ఇప్పటికీ రాష్ట్ర సమగ్రతను కాపాడాలనుకొని భావిస్తే అది అంతులేని దీర్ఘమైన పరిణామాలకు దారితీయడమేకాక ఏకాస్వామ్యానికి, ప్రజాభిప్రాయానికి కాస్త్రీత సమాధి కాగలదు.

కాంగ్రెసు పార్టీ ఆంధ్రలో తుడిచి పెట్టుకుని పోకుండా వుండివలెనంటే మునిక్షత అవగాహనకు పేరెన్నిక గన్న ప్రధాని అట్టి కాలహరణం లేకుండా రాష్ట్ర విభజనకు సిద్ధపడాలి.

ఎం.వి.ఎస్. బ్రహ్మానందం,
కార్యదర్శి, పట్టణ కార్యాచరణ సమితి,
గుడివాడ, కృష్ణాజిల్లా.

"బ్రహ్మాండమైన ఆర్థిక శక్తిగా త్వరలో చైనా అవతరణ"

మహ్మద్ హైకల్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1— కొంది సంవత్సరాలలోనే చైనా 'చాల పెద్దశక్తి'గా రూపొంద నున్నదని ఈజిప్టులో సుప్రసిద్ధ దినపత్రిక "అల్ అహ్రం" ప్రధాన సంపాదకుడు మహ్మద్ హైకల్ నిన్న రాత్రి ఢిల్లీ టెలివిజన్ ఇంటర్వ్యూలో చెప్పారు.

ప్రెసిడెంటు సాదత్ వర్ధిల్లుతూలో ఒక చైనా శ్రీ హైకల్ చైనా పర్యటనానుభవాలు తెలిపారు.

"చైనా కొంది సంవత్సరాలలోనే అసియాలో గుర్తించ తప్పని ఆర్థిక పురోగతితో ప్రహ్మాండమైన శక్తిగా రూపొందనున్నది" అని ఆయన అన్నారు.

"అలాగే ఎవరూ విస్మరించజాలని రాజకీయ శక్తిగా కూడా అసియాలో చైనా అవతరించనున్నది" అని ఆయన అన్నారు.

ఇతర ప్రధాన రాజ్యాలతోపాటు పసిఫిక్ ప్రాంతానికి ప్రపంచం కేంద్రీకరణ మొగ్గుచూపనున్నది" అని అన్నారు.

చైనీయుల ప్రవర్తన తనను ఎంతో ముగ్ధుణ్ణ

ది సహాయక్ ఫైనాన్స్ అండ్ ఇన్‌వెస్టుమెంటు కార్పొరేషన్ లిమిటెడ్

(భారతదేశంలో 1961లో సంస్థాపించబడినది)

రిజిస్టర్డు ఆఫీసు - 3 6-284, హిమాయత్‌నగర్, హైద్రాబాద్ (ఆం ప్ర)

షేర్ హోల్డర్లకు నోటీసు

దిగువ వ్యాపార విషయములు తర్పించుటకు కార్పొరేషన్ యొక్క 11వ వార్షిక సర్వసభ్య సమావేశము హైద్రాబాద్ (ఆం.ప్ర) 3-6-284 హిమాయత్‌నగర్‌లో వున్న కంపెనీయొక్క రిజిస్టర్డు ఆఫీసులో 24-2-1973 తేదీ ఉదయం గం. 11-00 లకు జరుగును.

1. 30-6-1972 నాటికి దాలన్స్ షీటు మరియు 30-1-1972లో అంతమయ్యే కాలమునకు లాభనష్టముల అవాహాటును మరియు డైరెక్టరు రిపోర్టు ఆడిటరు రిపోర్టు పరిశీలించి, అమోదించుట.

2. రోటేషన్ ద్వారా రిటైరు అయ్యే (1) శ్రీ జె. రామదేవరావ్ (2) శ్రీ ఎ. నాగేశ్వరరావు మరియు (3) శ్రీ యం. అర్జునరావుగార్ల స్థానే ముగ్గురు డైరెక్టర్లను ఎన్నికచేయుట. అయినా పైన తెలియ పరిచినవారు తిరిగి ఎన్నిక అయ్యేందుకు అర్హులై వున్నారు.

3. తరువాత వచ్చే వార్షిక సర్వసభ్య సమావేశము అంతమయ్యేంతవరకు ఆడిటర్లను నియమించి, వారి రెమ్యూనరేషన్ నిర్ణయించుట.

రిటైరు అవుతున్న ఆడిటర్లు అయిన మెస్సర్స్ బ్రహ్మయ్య కంపెనీ చార్టర్డు అకౌంటెంట్స్ తిరిగి నియామకమునకు అర్హులై వున్నారు.

4. ప్రత్యేక వ్యాపారము:

సామాన్య తీర్మానము:

దిగువ తెలియపర్చబడిన తీర్మానము మార్పులతో లేదా మార్పులు లేకుండా సామాన్య తీర్మానముగా చేయుటకు-పరిశీలించి అవసరమైనచో పాస్ చేయుటకు.

"12-6-1972" తేదీన జరిగిన బోర్డు అఫ్ డైరక్టర్స్ మీటింగ్‌లో దిగువపేర్కొన్న నిబంధనలు మరియు షరతులపై మేనేజింగ్ డైరక్టరు శ్రీ వి. శ్రీనివాసరావుగారికి విస్తరించిన రెమ్యూనరేషన్ అప్రూవ్ చేయుట తీర్మానించబడినది.

"1. కాంపెనీ ద్వారా రిటైరుమెంటుకు పిలుకాకుండా 12-6-1972 నుంచి అయిదు సంవత్సరములు నియామక కాలమువుండును.

2. రు. 1500-100-2000 లు గ్రేడ్‌లో నెలకు రు. 1,600 లు వేతనము. నెక్షను 309 క్రింద కేంద్ర ప్రభుత్వ అనుమతి పొందినదిగా వేతనము నిర్ణయించబడినది.

3. వ్యక్తిగత ఉపయోగమునకు కంపెనికి రు. 50-లు చెల్లించే పద్ధతికి ఆఫీసు మరియు వ్యక్తిగత ఉపయోగమునకు రెండింటికి కంపెనికి స్వంతమునకు కారు మెయింటైన్ చేయుట.

4. స్వగృహమందు టెలిఫోను ఉచితముగా ఉపయోగించుకొనుట.

5. ఇతర అధికారులకు అనుమతించబడినట్లుగా ప్రావిడెంటు ఫండ్, గ్రాట్యుటీ నెలవలు వగైరా సౌకర్యములు.

ఇండియన్ కంపెనీల చట్టము 1956 యొక్క సెక్షను 260 తో చదవబడే సెక్షను 630-2 (2) క్రింద 30-6-1972 తేదీన నోటీసుద్వారా షేర్ హోల్డర్లకు యింటిమేషన్ పంపబడినది.

కంపెనీల చట్టము 1956 యొక్క సెక్షన్ 173 (2) ద్వారా కోరుచున్న వివరణ పత్రము స్టేటుమెంటు.

కేంద్రప్రభుత్వమునకు పెట్టిన దరఖాస్తులో పెట్టబడిన నిబంధనలు మరియు షరతులు ప్రాతిపదికపై 12-6-1972 తేదీ నుండి ఐదు సంవత్సరముల కాలముపాటు మేనేజింగ్ డైరెక్టరుగా శ్రీ వి. శ్రీనివాసరావుగార్ని నియమించుటకు కంపెనీలచట్టము యొక్క ప్రోవిజన్స్ క్రింద కేంద్ర ప్రభుత్వ అప్రూవల్ కొరకు కేంద్ర ప్రభుత్వమునకు దరఖాస్తు చేసినట్లుగా ఇండియన్ కంపెనీల చట్టము యొక్క సెక్షన్ 269 తో చదవబడే సెక్షన్ 640-2 (ఎ) క్రింద 30-6-1972 తేదీన నోటీసుద్వారా మెంబర్లకు తెలియపర్చబడినది.

కంపెనీల చట్టము యొక్క 309 సెక్షన్ క్రింద శ్రీ వి. శ్రీనివాసరావుగారిని కంపెనీ మేనేజింగ్ డైరెక్టరుగా నియామకము మరియు నిర్ణయించిన రెమ్యూనరేషన్ కంపెనీ లా బోర్డు అప్రూవ్ చేసినది. సర్వసభ్య సమావేశపు అప్రూవల్ కొరకైనది. అందుచేతనే యీ తీర్మానము.

5. కార్పొరేషన్ యొక్క షేర్ ట్రాన్స్‌ఫర్ పుస్తకములు 10-2-73 నుంచి 24-2-73 వరకు (రెండు రోజులు కలుపుకొని) మూసివేయబడును.

(బై ఆర్డరు ఆఫ్ ది బోర్డు)

కె. వేణుగోపాల్

సెక్రటరి

నోటు: స్వయంగా లేదా ప్రాక్సీద్వారా సమావేశమునకు మెంబర్లు హాజరు కాగోరుచున్నారు. హాజరు అయ్యేందుకు తాత్కాలికంగా ఏ మెంబరునైనా తనకు బదులుగా ఓటుచేయుటకు ప్రాక్సీని నియమించుకోవచ్చును. ప్రాక్సీ మెంబరు కానవసరంలేదు.

'కేంద్రంతో చర్చలకు ముందు నిర్దిష్టమైనహామీ'

ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు విషయమై ఆంధ్ర నాయకులకు శ్రీ సుంకర విజ్ఞప్తి

కర్నూలులో బ్రహ్మాండమైన బహిరంగసభ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, ఫిబ్రవరి 1— కొంచెం రోజులలోనే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి తీరుతుందని, ఈలోగా ఆంధ్రోద్యమ నాయకులు ముందు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు గురించి హామీ తీసుకున్న తరువాతనే కేంద్రం అధిష్ఠాన వర్గంతో చర్చలకు దిగాలని స్వతంత్ర పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ సుంకర సత్యనారాయణ మొన్న రాత్రి యిక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో మాట్లాడుతూ హెచ్చరించారు.

శాసనసభ్యులు సర్వశ్రీ, పట్టణ కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఇ. మాదన్న సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ సుంకర మాట్లాడుతూ, కేంద్ర అధిష్ఠాన వర్గంతో చర్చలకు ముందు ఆంధ్ర ప్రాంతాలనుంచి సి.ఆర్.పి. పి. సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని చెప్పారు. ఉద్యోగులపై సస్పెన్షన్ ఉత్తరువులు రద్దుకావాలని, పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరపాలని ఆయన కోరారు.

నేడు ఆంధ్రలో సాగుతున్న ఉద్యమం ప్రపంచ చరిత్రలో సాటిలేనిదని. ప్రజలే ముందుకు వచ్చి ఉద్యమం సాగిస్తున్నారని ఆయన అన్నారు. విద్యార్థులు, ఎన్.జి.ఓ.లు ప్రారంభించిన ఉద్యమం ఒక మహాశక్తిగా రూపొందినదని, దీనిని ఎవరూ అణచలేరని ఆయన అన్నారు. ఈ ఉద్యమం ప్రత్యేక రాష్ట్రం ఏర్పడేవరకు కొనసాగగలదని అన్నారు.

ఇప్పటికీ ఇంకా సమ్మెలో చేరని కొలది మంది గెజిటెడ్ ఆఫీసర్లు కూడా ఉద్యమంతో చేతులు కలిపితే, ప్రభుత్వ యంత్రాంగాన్ని స్తంభింపజేయవచ్చునని. అ పని ప్రజలు చేయాలని శ్రీ సుంకర చెప్పారు.

శ్రీ మీర్దాదంటి కేంద్ర నాయకుల ప్రకటనలు, వి. ఆర్. పి. సైన్యం రాకడ దౌర్జన్య చర్యలకు ప్రజలను రెచ్చగొట్టాయని అన్నారు. దేశంలో వాస్తవాలగురించి, ఘటనల గురించి సరైన నివేదికలు తెప్పించుకోలేక పోవడం ప్రధాన మంత్రి హోదాలో వున్న వ్యక్తికి లజ్జాకరమైన విషయమని ఆయన అన్నారు.

బాధలుపడుతున్న ఎన్. జి. ఓ. లకు ఉదారంగా విరాళాలు ఇవ్వవలసిందిగా కోరారు.

ఈ సభలో శ్రీయుతులు పాలాది రామయ్య, ఎస్. రమురాబిరెడ్డి, రామలింగయ్య తదితరులు ప్రసంగించారు.

"ప్రధాని ఆరోపణ ఆంధ్రులకు అవమానం"

శాసనసభ్యులు సర్వశ్రీ రాజగోపాల నాయుడు మాట్లాడుతూ, అసెంబ్లీ, లోకసభ ఎన్నికలలో కాంగ్రెస్‌కు విజయం చేకూర్చి పెట్టిన ఆంధ్ర ప్రజలను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కలకత్తా సభలో విద్రోహులుగా చిత్రించి అవమానపరచారని విమర్శించారు.

కేంద్రానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన తెలంగాణా ప్రజాసమితిని గతంలో శ్రీమతి గాంధి పొగిడారని, వారిని మధ్యంతం ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకున్నారని శ్రీ రాజగోపాల నాయుడు అన్నాడు.

మేరీ ఆస్మిన్ జోషి ప్రార్థనతో బహిరంగసభ ప్రారంభమైంది.

జై ఆంధ్ర జెండాలతో, ప్రత్యేకాంధ్ర నినాదాలతో మహిళల ఊరేగింపు కాంగ్రెస్ ఆఫీసునుంచి బయలుదేరి ప్రధాన వీధుల గుండా వెళ్ళింది

విరాళాలకోసం బూట్ పాలిష్

ఆంధ్రోద్యమంకోసం విరాళాల సేకరణకై కర్నూలు ఆంధ్రసేవ సభ్యులు శ్రీ సుబ్రహ్మణ్యం, వైద్యకళాశాల విద్యార్థులు, ఇతర కళాశాల విద్యార్థులు శ్రీయుతులు ప్రసన్నకుమార్, దేవదానం, సత్యబాబు, అహ్మద్‌ఖాన్ అజంతాహోటల్ సమీపాన బూట్లకు పాలిష్ చేస్తున్నారు.

వందాయరీ సమితి ప్రెసిడెంట్ శ్రీ రఘురామిరెడ్డి నాయకత్వాన సుమారు 500మంది ఆందోళనకారులు రైల్వే స్టేషన్‌కువెళ్ళి జనవరి 31 అర్ధరాత్రినుంచి రైళ్ళు రాకపోకలు నిలిపివేయాలని స్టేషన్‌మాస్టర్‌ను కోరారు.

సరాసరి ట్రంక్ డయలింగ్ పద్ధతి

విజయవాడ - హైదరాబాద్ మధ్య త్వరలో ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1— ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న హైదరాబాద్ - విజయవాడ నడుమ సరాసరి ట్రంక్ డయలింగ్ సౌకర్యం రానున్న రెండు మాసాలలో ఏర్పడనున్నది.

ఇలిపోన్సు జిల్లా మేనేజర్ శ్రీ రామ్ చౌదురి ఈ విషయాన్ని పత్రికా విలేకరులతో సమావేశంలో వెల్లడిస్తూ, ఈ ప్రాజెక్టుకు కావలసిన పరికరాలను విజయవాడ, హైదరాబాద్‌లకు చేర్చడం జరిగిందని, హైదరాబాద్‌లో పరికరాలను అమర్చే పని చురుకుగా సాగుతున్నదని చెప్పారు. అయితే ప్రస్తుతం జరుగుతున్న ఆందోళనవల్ల విజయవాడలో పరికరాలను అమర్చడంలో చిక్కులు వున్నాయని. అయితే సాధ్యమైనంత త్వరగా వాటిని అమర్చడం జరుగుతుందని చెప్పారు.

జంటనగరాలలో కడచిన కొద్ది మాసాలలో జరిగిన అభివృద్ధిని ఆయన సమీక్షించారు.

సికింద్రాబాద్‌లో "మల్టీలింక్ ఆటోమేటర్ డయలింగ్" సౌకర్యం ప్రవేశపెట్టడంవల్ల చుట్టుప్రక్కలవున్న ముఖ్య ప్రదేశాలు నిజామాబాద్, వరంగల్, నల్గొండల నుంచి త్వరితగతిన ట్రంకాల్స్ చేయడానికి వీలు పడిందని ఆయన చెప్పారు.

గతంలో మాదిరి కాకుండా, ఫోనోగ్రామ్స్ బుక్ చేయడానికి కొత్త పద్ధతి ప్రవేశపెట్టినట్లు ఆయన వెల్లడించారు. ఫోనోగ్రామ్సుబుక్ చేయడానికి కొత్తనెంబరు 60185 నవంబర్ నెల వరకు సవరించిన కొత్త టెలిఫోన్ డైరెక్టరీ ఫిబ్రవరి ఒకటవ తేదీనుంచి వినియోగదారులకు పంపిణీ చేస్తారని శ్రీ చౌదురి వెల్లడించారు.

కడచిన నెలలో ముషీరాబాద్ ఎక్స్ఛేంజిని ప్రారంభించిన తరువాత దాదాపు 1500 వరకు కొత్త కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని, డైరెక్టరీకి అనుబంధాన్ని త్వరలో ప్రచురిస్తారని ఆయన చెప్పారు.

ట్రంకాల్స్‌పై రోజుకు 30 వేలు ఆదాయం

ట్రంక్ టెలిఫోన్స్‌పై ప్రతిరోజూ సగటున 30 వేల రూపాయల ఆదాయం వస్తుందని. సంవత్సరాదాయం 90 లక్షల రూపాయలని ఆయన చెప్పారు.

జంటనగరాలలో 30వేల మంది టెలిఫోన్ వినియోగదారులు వున్నారని. టెలిఫోన్స్ డిపార్టుమెంటు వార్షికాదాయం అయిదు కోట్ల రూపాయలు అని శ్రీ చౌదురి చెప్పాడు.

హైదరాబాద్ నుంచి ప్రతి రోజూ 5 వేల ట్రంకాల్స్ బుక్ అవుతాయని, వీటిలోనాల్గింట మూడు వంతులు బొంబాయి, విజయవాడ, మద్రాసులకు వుంటాయని ఆయన చెల్లడించారు.

నగరానికి వచ్చే 3000 కాల్సులోను హెచ్చుభాగం విజయవాడ, బొంబాయి, మద్రాసులనుంచే వస్తాయని ఆయన పేర్కొన్నారు.

హైదరాబాద్‌లోని ఆంధ్ర గెజిటెడ్ అధికారుల సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1— ఆంధ్ర గెజిటెడ్ అధికారుల హైదరాబాద్ సంఘంవార్షిక సర్వసభ్య సమావేశం ఫిబ్రవరి మూడవ తేదీ జరుగుతుంది.

ముల్కీ నిబంధనల సమస్యపై నెలకొన్న ప్రస్తుత పరిణామాలను సమావేశంలో చర్చిస్తారని కన్వీనర్ శ్రీ పి. సత్యనారాయణ ప్రకటించారు.

రాష్ట్ర విభజన సమస్యపై అభిప్రాయ సేకరణ

ప్రతిష్ఠకోసంప్రాకులాడకప్రత్యేకరాష్ట్రంఏర్పాటు చేయాలని ప్రధానికి శ్రీ బాజ్‌పాయ్ సూచన

విజయవాడ, ఫిబ్రవరి 1— రాష్ట్ర విభజన జరగాలని ప్రజల కోరిక గురించి ఎట్టి అనుమానాలున్నప్పటికీ అభిప్రాయ సేకరణ జరపవచ్చునని జనసంఘం అధ్యక్షులు శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి సూచించారు.

ఇటువంటి అభిప్రాయసేకరణ గోవాలో నిర్వహించారని. ఇందులో ప్రధాని ప్రతిష్ఠకోసం ప్రాకులాడరాదని ఆయన విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

ప్రజాస్వామ్య నాయకురాలినని విరూపించుకొనడానికి ప్రత్యేకాంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు అంగీకరించాలని ఆయనసూచించారు.

కృష్ణాజిల్లా చల్లపల్లి, దేవరకోట, ఘంటశాల, తదితర గ్రామాలలో ప్రత్యేకాంధ్రను కోరుతూ 500 మందితో జరిగిన సైకిలు ర్యాలీ

మెజారిటీ లభిస్తే పార్టీనుంచి రాజీనామా

ప్రత్యేక తెలంగాణా కోరే కాంగ్రెస్ లెజిస్లేటర్ల వైఖరి గురించి డాక్టర్ చెన్నారెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నిజామాబాద్, ఫిబ్రవరి 1— రాష్ట్ర విభజనను మరికొందరు కాంగ్రెస్ లెజిస్లేటర్లు బలపరిచినట్లయితే, ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్‌పోరు తమ సూచనను ఆమోదించకపోతే పార్టీనుంచి వైదొలగాలనుకుంటామని కాంగ్రెస్ అధిష్ఠానవర్గాన్ని హెచ్చరించగల స్థితిలో వుంటుంది

గతరాత్రి ఒక బహిరంగ సభలో పోరం చెయిర్మన్ శ్రీ చెన్నారెడ్డి ఈ విషయం చెప్పారు.

ఈ సభకు శ్రీ రాజారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కె. వి. కేశవులు, ఎం. నారాయణరెడ్డి, డాక్టర్ చంద్రశేఖరరావు ప్రసంగించారు. ఇంతకు ముందు సమిక్యవాదులైన లెజిస్లేటర్లుకూడా, ప్రదాని వాగ్దానాలు అమలుజరగకపోవడంతో ఆత్మస్థైర్యంపొంది వేర్పాటువాదులుగా మారుతున్నారని చెప్పారు.

సభ ప్రారంభంలో విద్యార్థులు, ఇతరులు డాక్టర్ రెడ్డిని, తదితర నాయకులను హేళనచేస్తూ ప్రసంగించకుండా ఆవేశం కల్పించగా పది నిమిషాలు సభలో గందరగోళం ఏర్పడింది.

డాక్టర్ చక్రధరరావు సూచనమేరకు ఇరువురు విద్యార్థి నాయకులు ప్రశాంతంగా వుండాలని విజ్ఞప్తి చేశారు. కాని పరిణామం లేకపోగా, ఏర్పడ్డ తంగమయితే, స్థానిక ఎం.ఎల్.ఎ.గా తన ప్రతిష్ఠ నాశనమవుతుందని, అందువల్ల ప్రశాంతంగా వుండాలని విజ్ఞప్తి చేశారు. తరువాత ప్రజలు శాంతించారు. సభ మామూలుగా కొనసాగింది.

డాక్టర్ చెన్నారెడ్డి నాయకత్వానగల పూర్వపు తెలంగాణా ప్రజాసమితి కాంగ్రెసులో విలీనమైన పరిస్థితులను గురించి పోరం కార్యదర్శి శ్రీ కేశవులు వివరించారు

ఆరు అంశాల పథకం ప్రాతిపదికగా ప్రధాని సూచన మేరకు కాంగ్రెస్‌లో విలీనం కావడానికి నిర్ణయం చేసినది తెలంగాణ ప్రజాసమితి జనరల్ కౌన్సిల్‌కాని. డాక్టర్ చెన్నారెడ్డి కాదని ఆయన వివరించారు.

డాక్టర్ చెన్నారెడ్డి అంతకు ముందు పోలంపాడు వద్ద ఒక బహిరంగ సభలో కూడా ప్రసంగించారు. రాష్ట్ర విభజనను బలపరచవలసిందిగా ప్రజాప్రతినిధులపై వత్తిడి తేవాలని ప్రజలను, ముఖ్యంగా మహిళలను ఆయన విజ్ఞప్తిచేశారు.

న్యూఢిల్లీ, ఎం. ఎల్. ఎ. మాజీమంత్రి శ్రీ రాజారామ్ రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా వున్నవిషయం తెలిసినదే.

రాష్ట్ర విభజనకు అనుకూల సమయం అనన్నమైనప్పటికీ ఇంకా సమిక్యవాదులుగానే వున్న లెజిస్లేటర్లకు గాలం, సంతమ ఒహూరించాలని డాక్టర్ రెడ్డి మహిళలకు సూచించారు.

పట్టణంలో మధ్యాహ్నం కార్మికులసభలో రాష్ట్ర విభజనకు అంగీకరించని కాంగ్రెసు అధిష్ఠానవర్గం, కేంద్ర ప్రభుత్వం పైబరికి నిరసనగా తెలంగాణాలోని కాంగ్రెసువాదులు ఎందుకు రాజీనామా చేయలేదని పబ్బుపుడు డాక్టర్ రెడ్డిని ప్రశ్నించారు.

"అంధరలో 70 మందికిపైగా ఎం. ఎల్. ఏలు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతున్నారు. అందువల్ల పార్టీనుంచి వైదొలగాల స్థితిలో వారు వున్నారు. తెలంగాణాలో పరిస్థితి వేరు" అని ఆయన వివరించారు.

కాంగ్రెస్ పార్టీలో వుంటూ కూడా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడవచ్చునని ఆయన అన్నారు. భారతజాతీయ కాంగ్రెసు పార్టీ "జనతా పార్టీ" అని. వివిధ అభిప్రాయాలు గలవారికి అందులో స్థానం వుంటుందని ఆయన అన్నారు.

"ఏమైనా సందేహాలువుంటే ప్లెబిసైట్ జరపండి"

లేనిచో పార్లమెంటు సభ్యత్వాలకు రాజీనామా చేస్తామని ప్రధానికి కొమ్మారెడ్డి ప్రభృతులసూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1— ప్రత్యేకాంధ్ర రాష్ట్రం కావాలన్న ఆంధ్రప్రజల వాదన గురించి సందేహాలు వుంటే ప్లెబిసైట్ నిర్వహించవచ్చునని. లేదా ఇదే సమస్యపై ఖాళీగా వున్న నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎన్నికలు జరపవచ్చునని ఆంధ్ర పార్లమెంటువాద నాయకుడు శ్రీ కె. సూర్యనారాయణ, మరి నలుగురు ఎం.పి.లు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి విజ్ఞప్తి చేశారు

ఈ రెండు సూచనలు అంగీకరించకపోతే అభిప్రాయ సేకరణ కోసం ఉప ఎన్నికలు జరగడానికి వీలుగా తమసభ్యత్వాలకు రాజీనామా చేస్తామని వారు చెప్పారు.

"సి. పి. ఐ.వంటి స్వార్థపర పార్టీలు, ఢిల్లీ, హైదరాబాద్‌లో వున్న కొందరు కాంగ్రెస్ నాయకులు మిమ్మల్ని పెడత్రోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారు. వారిపై ఆధారపడవలదు"అని విజ్ఞప్తిచేస్తూ వీరు శ్రీమతి గాంధికి ఒక లేఖ వ్రాశారు.

ఈ లేఖపై సంతకాలు చేసిన ఎమ్. పి. లలో శ్రీ సూర్యనారాయణతోపాటు శ్రీ పి. నరసింహారెడ్డి, శ్రీ బి. రాజగోపాలరావు, శ్రీ వి. సత్యనారాయణరావు, శ్రీ ఎమ్. శ్రీనివాసరెడ్డి వున్నారు.

సాధారణ ఎన్నికలలోను, అంతకుముందు కూడా శ్రీమతి గాంధి నాయకత్వాన్ని పూర్తిగా బలపరిచిన ఆంధ్ర ప్రజలకు ప్రత్యేక ఉద్యమాన్ని తన నాయకత్వంపై దాడిగా వర్ణించిన ప్రధాని పైబరి వైఖరిలో గాయం కలిగించిందని వారు లేఖలో పేర్కొన్నారు.

కర్నూలులో సికిందరాబాద్ ప్యాసింజరు నిలిపివేత

40 మంది అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, ఫిబ్రవరి 1— నేటి తెల్లవారు రూమున 2-15 గంటలకు ఇక్కడి నుంచి వెళ్ళవలసిన సికిందరాబాద్ - కర్నూలు ప్యాసింజరు రైలును 500 మంది ఆంధ్రోద్యమకారులు కదిలివేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు సర్వశ్రీ కె. ఇ. మాదన్న, సమితి అధ్యక్షులు శ్రీ రఘురాం రెడ్డి, శ్రీయుతులు బి. జి. ఎల్లయ్య, కె. వి. నలపతిరావు, కాశీవిశ్వనాథం, సిద్దేష్, తిరుపతిరావు, అపిశేషమ్మ, మరి కొందరు మహిళా ప్రదర్శకులు కూడ పాల్గొన్నారు.

వారు సికిందరాబాద్-బెంగుళూరు ఎక్స్‌ప్రెస్‌ను కూడా రెండున్నర గంటలసేపు అడ్డుకున్నారు. ఈ రైలును కర్నూలు వచ్చేలోగా మధ్యలో 4.5 వార్లు నిలిపివేసినట్లు ఒక ప్రయాణికుడు చెప్పాడు.

రైల్వే అధికారులు రైళ్ళను నడవనందున దృఢమైన భద్రతకు అందరికీ వున్నట్లు కనిపించిందని ఆయన అన్నారు.

రైళ్ళను బోలివ్వడంవలనిందిగా రైల్వే అధికారులు ప్రదర్శకులను ప్రతిమాలుతున్నారు

ఈ సందర్భంగా పోలీసులు 40 మందిని అరెస్టు చేశారు.

విజయవాడ డివిజన్‌లో రైలు వంతెనలకు నిప్పు

నూజివీడు సమీపంలో ఫిష్‌ప్లేట్లు తొలగింపు

విజయవాడ, ఫిబ్రవరి 1— దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్‌లో వీరవాసరం-పాలకొల్లు నడుమ 198 వ నెంబరు రైలు వంతెనకు ఆందోళనకారులు కదిలిన రాత్రి నిప్పుపెట్టినట్టు వర్తమానం అందింది. అయితే దానిని వెంటనే ఆర్పివేయడం జరిగింది. నష్టం ఏమీ జరుగలేదు. వంతెనకు పంపించిన ఒక కొయ్య మాత్రం తగులబడింది.

దానిల్లా-అప్పికట్లనడుమ రాత్రి 12 గంటలకు కొందరు ఆందోళనకారులు రెండు వంతెనలు వద్ద గడ్డికట్టలుపెట్టి నిప్పు పెట్టారు. అయితే నిప్పును వెంటనే ఆర్పడం జరిగింది. ఈ సంఘటన వల్ల మద్రాసు-ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్ సు 103 నిమిషాలపాటు దానిల్లా వద్ద నిలిపివేశారు. మద్రాసు-ఢిల్లీ గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌ను చినగంజాం వద్ద 50 నిమిషాలు ఆపివేశారు.

హౌరా-మద్రాసు ఎక్స్‌ప్రెస్‌ను తెనాలిలో 95 నిమిషాలపాటు నిలిపివేశారు. ఒక గుడ్సు రైలును పేటసాలెంలో 270 నిమిషాలపాటు నిలిపివేశారు.

నూజివీడువద్ద ఫిష్‌ప్లేట్ల తొలగింపు

నేటి ఉదయం 9.25 నిమిషాలకు నూజివీడు సమీపంలో రైలు మార్గంపై రెండు ఫిష్ ప్లేట్లను తొలగించినట్టు కనుగొన్నారు. ఒక బోల్టును రైలు మార్గంపై అమర్చారు. ఫిష్ ప్లేట్లను తిరిగి అమర్చి, బోల్టును తొలగించారు.

దీని పరిణామంగా ఒక గుడ్సు రైలు 105 నిముషాలపాటు నిలిపివేయబడింది.

ఐదవ ప్రణాళికలో ఉపాధి కల్పన పథకాలకై సెస్సు

ఆర్థికశాఖకు నివేదిక పంపగలనని ఢిల్లీ సభలో ప్లానింగ్ మంత్రి శ్రీ ధార్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1— ఐదవ ప్రణాళికలో ఉపాధి పథకాలకు కావలసిన నిధులకై సెస్సు విధించాలని ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ డి. పి. ధార్ నేడిక్కడ సూచించారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతూ ఆ సూచన చేశారు. ఈ సమావేశం రెండు రోజుల పాటు జరుగుతుంది. ప్రధాని ఇందిర సమావేశాన్ని ప్రారంభించారు.

డి. సి. సి. ల నాయకుల పరిశీలనకై శ్రీ ధార్ అయిదవ ప్రణాళిక వ్యూహపత్రాన్ని సమర్పించారు.

వచ్చే ఆర్థిక సంవత్సరంనుంచి కొత్తగా అయిదు లక్షల ఉద్యోగాలను సృష్టించాలని ఉపాధి పథకాలు వుంటాయని అన్నారు.

ఉపాధి కల్పన పథకాలకు అవసరమైన నిధులను సమకూర్చే నిమిత్తం సోమవంగల వారిపై సెస్సు వేయాలని సూచిస్తూ తాను ఆర్థికమంత్రి త్యాగరాజుకు నివేదిక సమర్పించగలనని శ్రీ ధార్ ప్రకటించారు.

రాష్ట్రాలు, ప్రణాళికా సంఘం చర్చలు

రాష్ట్ర ప్రభుత్వాలు అయిదవ ప్రణాళికను రూపొందించుకొనే సమస్యపై ప్రణాళిక సంఘం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య చర్చలు మే రెండవ వారానికి పూర్తవుతాయనుకొంటున్నారు.

విజయవాడలో ఆంధ్ర యువవాహిని స్థాపన

విజయవాడ, ఫిబ్రవరి 1— ఇక్కడి గవర్నరుపేట బికింగ్‌హాం పోస్టాఫీసు సెంటర్‌లో కొంతమంది విద్యార్థులు యువకులు 'ఆంధ్ర యువవాహిని' అనే సంస్థను నిన్న స్థాపించారు. డాక్టర్ కొమ్మూరి పాండురంగారావు దీనికి ఆంధ్ర వీరకాన్ని అనిమ్యరించారు.

సర్వశ్రీ చోడవరపు కృష్ణారావు, నిడదవోలు రంగారావు, రాయవరం గంగాధరం, కె. వి. పాపయ్య సభలో ప్రసంగించారు.

ఇండో-హంగేరియన్ శాస్త్రీయ ఒప్పందం

బొంబాయి, ఫిబ్రవరి 1— శాస్త్రీయ సమాచారం మార్పిడికి సంబంధించి, హంగరీలు మొన్న ఇక్కడి ఒక ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఒప్పందంక్రింద శాస్త్రజ్ఞులు పరస్పరం ఉభయ దేశాలు సందర్శిస్తారు.

'ప్రధాని పథకంలో మార్పులకు తెలంగాణా ప్రజలు అంగీకరించరు'

శ్రీ జి. రాజారామ్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 1—ముల్కీ నిబంధనల సమస్యపై ఎంతమాత్రవదకం పునఃపరిశీలన జరిపించడానికి శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ నాయకత్వాన కొందరు ఆంధ్ర లెజిస్లేటర్లు ప్రయత్నించారని పేర్కొంటూ మాజీమంత్రి శ్రీ జి. రాజారామ్ విచారం వెలిబుచ్చారు.

తెలంగాణా ప్రజలలో ఆవేశాలను సృష్టించడానికి ఉద్దేశపూర్వకంగా చేస్తున్న ప్రయత్నమని ఆయన విమర్శించారు.

పార్టీ సమావేశంలో ప్రధాని పథకాన్ని ఆమోదించిన ఈ లెజిస్లేటర్లు ఇప్పుడు మాట లప్పి. ప్రధాని పనేకాన్ని ప్రశ్నించడం విస్మయకరంగా వున్నదని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పథకం ప్రజలఅభిప్రాయాలకు పూర్తిగా అనుగుణంగా లేనప్పటికి. ప్రధాని మధ్యవర్తిత్వానికి కట్టుబడివుంటామని ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణా లెజిస్లేటర్లు ఒప్పుకున్నారని ఆయన అన్నారు.

జంటనగరాల ప్రతినిధి గురించి ప్రశ్నిస్తూ, ప్రధాని పథకాన్ని మార్చడానికి జరిగే ప్రయత్నాన్ని తెలంగాణా ప్రజలు అంగీకరించరని ఆయన హెచ్చరించారు. అట్టి ప్రయత్నాన్ని వారు ప్రతిఘటిస్తారని ఆయన హెచ్చరించారు.

ఆంధ్ర లెజిస్లేటర్ల ప్రయత్నం పేర్పాటువాద శక్తులనే బలపరచగలదని ఆయన పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ హెల్త్ అండ్ మునిసిపల్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు

టెండరు నోటీసు

No. 26700/ACP/T2/73-2. Dated : 3-1-1973.

దిగువ తెలియపరచిన మెటీరియల్స్ సప్లయి చేయుటకు "రేటు కంట్రాక్టు"లో ప్రవేశమునకు నీలుచేసిన టెండర్లు 27-2-73 మ॥ గం. 3-00లకు (IST)కు ఈ ఆఫీసుకు చేరునట్లు దిగువ సంతకము దాటునిచే కోరబడుచున్నవి. తిరిగి అదేరోజు సా॥ గం॥ 4.00 లకు (IST) తెరువబడును.

| మెటీరియల్ వివరము | సేల్స్‌టాక్స్ మరియు లోకేటితో కలుపుకొని టెండరు షెడ్యూలు ఖరీదు | ఎర్నెస్టుమనీ డిపాజిట్ | టెండరు షెడ్యూళ్ల ఏ తేదీ నుండి అమ్మబడేది | దరఖాస్తులు

"కేంద్రంతో సంప్రతింపులు జరిపితే నష్టం లేదు"

చర్చలు ప్రారంభించినా ప్రత్యేకాంధ్రవాదనను విడనాడబోమని శ్రీ బి.వి. సుబ్బారెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, జనవరి 31— "ప్రత్యేకాంధ్ర ప్రకటన విస్పష్టంగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి చేయవిదే ఆంధ్ర డైవవా దెవ్వరూ సంప్రతింపులు జరపరాదని, అలా జరివితే వారిని ఆంధ్రోద్యమ వ్యతిరేకిగా భావిస్తామని కొందరు మిత్రులు చేస్తున్న ప్రకటనలు నా కాశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. ప్రకటించిన తర్వాత ఇంకా సంప్రతింపులతో పనేముంది? అలా మాట్లాడడం, వ్యవహరించడం రాజకీయ విజ్ఞత కాదు. సంప్రతింపులకు పోయిన ప్రత్యేకాంధ్ర తప్ప మరో మార్గం లేదని, మర్లో ఆశయం మనకు లేదని నిర్మొహమాటంగా నిర్ద్వంద్వంగా ప్రకటిద్దాం, నష్టచెబుదాం" అని ఆంధ్రోద్యమ నాయకులు, ఆంధ్ర ప్రదేశ్ మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఈ రోజు తెనాలి మీ పంలో బి సంగం డాగార్ల మీదిలో శాసనమండలి సభ్యులు శ్రీ చింతమనేని భావయ్యచౌదరి అధ్యక్షతన జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ చెప్పారు. ఆంధ్రసేవారి ఆధ్వర్యాన ఈ సభ జరిగింది.

తరువాత వారు తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, "ప్రభుత్వానికి వ్యాపారస్తులుగాని, వ్యవసాయదారులు గాని మరెవరైనా గాని ఒక్క పైసా కూడా పన్నులు చెల్లించకండి. పన్నులలోను, రైళ్ళలోను శాంతియుతంగా టిక్కెట్టు కొనకుండా ఎక్కి కూర్చోండి. బాళ్ళంతట బాళ్ళే వాటిని ఆపేస్తారు. అంతేకాని దౌర్జన్య చర్యలకు దిగడంగాని, బస్టాపు తగులబెట్టడంవంటి చర్యలకు దిగకండి.

"ఏడాదంలోనైనా నాకు పిలుపు రావచ్చు అది ఢిల్లీనుంచి కావచ్చు లేదా ఇక్కడ పోలీసులనుంచి అయినా కావచ్చు. ఏది ఏమైనా ఆంధ్రోద్యమం మాత్రం ఆగదు. ఆంధ్రులు తమ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి తీరతారు. ముక్కోటి ఆంధ్రులు ప్రతివారూ ఒక బి. వి. సుబ్బారెడ్డిగా మారతారు. ఆత్మాభిమానం, ఆత్మగౌరవం, సహజ మానవ విలువలతో మన ప్రతుకు మనం బ్రతుకుతామంటే, ఇంతకాలంగా మనకు జరిగిన అన్యాయాలు, అక్రమాలు, ఆంధ్ర మహాసభ ఇకముందు జరగకుండా జాగ్రత్తపడదామని మనం ప్రత్యేకాంధ్ర కావాలని ముక్తకంఠంతో, ముక్కోటి గొంతుకలతో చెబుతుంటే, కుతంత్రాలతో, కపట వాక్యాలతో సి. ఆర్. పి. వారి పైశాచిక తాండవంతో మాకు సమాధానం చెప్పవలసిందని మనవి చేస్తున్నాను. అదేగనుక వారి సమాధానమైతే మొత్తం దక్షిణ భారతదేశానికి, ఉత్తర భారతదేశానికి సంబంధించే లేకుండాపోతుంది. కాంగ్రెసు భవిష్యత్తు, శ్రీమతి ఇందిర భవిష్యత్తు అంధకారంధురమవుతుంది" అని హెచ్చరించారు.

విద్యార్థి నాయకుడు శ్రీ డి చంద్రమౌళి ప్రసంగిస్తూ, పార్టీల ప్రమేయం లేకుండా ఆంధ్ర నాయకులందరు ఏకమై ఏకోన్ముఖంగా ఉద్యమాన్ని నడిపించాలన్నారు.

గుంటూరు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ కాసు వెంగళరెడ్డి ప్రసంగిస్తూ ప్రజలకు వసం జరగకుండా, శాంతియుతంగా ప్రభుత్వాన్ని స్తంభింపచేయాలే గాని దౌర్జన్యం పనికిరాదన్నారు.

గుంటూరు పట్టణ మాజీ మునిసిపల్ చైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య మాట్లాడుతూ, ఢిల్లీతోగల అన్ని సంబంధాలు తెంచివేసికొని ఎన్. జి. ఓ. లు, విద్యార్థులు సమ్మె కొనసాగిస్తే ప్రత్యేకాంధ్ర వచ్చి తీరుతుందన్నారు.

ఆంధ్ర నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అసోసియేట్ అధ్యక్షులు శ్రీ డి. వెంకటగోండియ్య ప్రసంగిస్తూ, ప్రత్యేకాంధ్ర లోపే తప్ప ఈలోపల తాము ఆఫీసులలో అడుగుపెట్టమని ప్రకటించారు.

కాపనమండలి సభ్యులు, సభాధ్యక్షులు శ్రీ చింతమనేని భావయ్యచౌదరి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన విధించడం రాజ్యాంగానికే విరుద్ధం అన్నారు.

శ్రీ దాసరి శివగంగాధర చంద్రమౌళీశ్వరరావు, శ్రీ ఎం. నారాయణ, శ్రీ బాబూరావు శ్రీ షేక్ మొహిద్దీన్ మొదలగు ప్రముఖులు కూడా ప్రసంగించారు.

ప్రముఖ న్యాయవాది శ్రీ చింతమనేని శివరామయ్య చౌదరి వందనసమర్పణ చేశారు.

సమావేశానికి ముందు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తెనాలి ఆంధ్ర ఏకాకను ఆవిష్కరించారు. తిగవర్తీకా ప్రచారక సంకీర్తన సంఘంవారి మందిరాన్ని సందర్శించారు. మదుట కుంకుమదోటుతో హారతి ఇచ్చి శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారిచేత కొబ్బరికాయ కొట్టించారు. గ్రామ యువకులు వసూలు చేసిన విరాళాలు రు 2511 శ్రీ జంపాల శ్యామసుందర ప్రసాద్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డికి సమర్పించారు. సభానంతరం శ్రీ జి. ఎస్. ఎస్. ప్రసాద్ ముఖ్యఅతిథులకు విందు ఏర్పాటు చేశారు.

ఆంధ్రోద్యమ నాయకులు శ్రీ వి. ఎల్. సుందరరావు, శ్రీ జి. రామస్వామిరెడ్డి, డాక్టర్ పి. వీరయ్య మొదలగు ప్రముఖులు కూడా వీరివెంట కార్యక్రమంలో ఉన్నారు.

చుట్టుప్రక్కల గ్రామాలనుంచి అనేక వేలమంది జై-ఆంధ్ర నినాదాలతో ఊరేగింపుగా వచ్చి ఈ సభలో పాల్గొన్నారు.

గుంటూరులో శ్రీ బి. వితో శ్రీ శంకరగిరి చర్చలు

గుంటూరు, జనవరి 31— పార్లమెంటు సభ్యుడు శ్రీ శంకరగిరి నేటి సాయంత్రం ఆమె గుంటూరుకు ఇక్కడికి వచ్చారు. ఆయన శ్రీయుతులు బి. వి. సుబ్బారెడ్డి, చల్లా సుబ్బారాయుడు, మూరిరాజు, జి. వి. రత్తయ్య, చేబ్రోలు హనుమయ్య, జి. రామస్వామిరెడ్డి ప్రభృతులతో చర్చలు జరిపారు.

శ్రీ గిరి పత్రికలవారితో మాట్లాడుతూ, రాష్ట్రంలో పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకే ఈ పర్యటన జరుపుతున్నానని అన్నారు. ప్రధాని శ్రీమతి గాంధి ఆంధ్రుల పట్ల విశాల భావంతోనే వున్నారని శ్రీ గిరి చెప్పారు.

శ్రీ డి. బాపయ్య

ఆంధ్రప్రదేశ్ లైవెస్టియేట్స్ ఇంజనీర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ డి. బాపయ్య నేడు శ్రీ శంకర గిరిని కలుసుకొని ఈ కింది విజ్ఞాపన పత్రం సమర్పించారు:

"ఆంధ్ర ప్రాంతంలో గతమూడు నెలలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పెద్దఎత్తున ఆందోళన జరుగుతున్నది. పరిపాలనా యంత్రాంగం స్తంభించిపోయింది. సాధారణ పరిస్థితి పునరుద్ధరణ జరగాలంటే సి. ఆర్. పి. సి. సైన్యాన్ని వెంటనే ఉపసంహరించడం అవసరం.

"ప్రజలకోర్కెను మన్నించి కేంద్రప్రభుత్వం వెంటనే ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నాను."



విజయవాడలో కృష్ణాజిల్లా కెమిస్టుల, డ్రగ్గిస్టుల సంఘంవారి ఊరేగింపు

'ప్రజాభిప్రాయాన్ని గుర్తించి ప్రత్యేకరాష్ట్రం నిర్మాణం'

జాప్యం తగదని కేంద్రానికి బందరు కాంగ్రెసు కార్యాచరణ సమితి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" పత్రికవిధి)

బందరు, జనవరి 31— కాంగ్రెసు సభ్యులు అఖిల భారత కాంగ్రెసు సంఘం ప్రాథమిక సభ్యత్వానికి మూడుమ్మడిగా రాజీనామాలను వెంటనే చేయవలెనని రాజీనామాలను ప్రతివారి వద్దనుంచి తీసికోవలెనని ఇక్కడ నిర్ణయించారు.

ఇప్పటివరకు వున్న బందరు పట్టణ కాంగ్రెసు ప్రత్యేకరాష్ట్ర సాధన నిమిత్తం పోరాటం నడపడానికి విన్నటినుంచి ఈ కింది వారితో శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నాయకత్వాన వున్న ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి-మచిలీపట్టణం శాఖగా రూపొందినది.

దీనికి అధ్యక్షులు: శ్రీ నాయుడు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు: సర్వశ్రీ అంకం వెంకటపతి, జి.వి. గున్నయ్యశెట్టి, ఎన్. భక్తవత్సలం.

కార్యదర్శులు: శ్రీ విన్నకోట రామలింగం, శ్రీ ఎం. జి. ఎం. బకరాలీఖాన్. సహాయ కార్యదర్శి: శ్రీ గోవాడ వెంకటేశ్వరరావు. ప్రెజరరు: శ్రీ పి. కోటమల్లయ్య.

కార్యవర్గసభ్యులు: సర్వశ్రీ పి. లక్ష్మణరావు (ఎం. ఎల్. ఎ.), వి. వి. వాయునందనరావు, కోకా నారాయణస్వామి, గజ్జగోపాలకృష్ణమూర్తి, పి. ఎల్. శారదాదేవి, తుమ్మలపల్లి శ్రీరామమూర్తి, ఎస్. కామ్యూల్.

మూడు నెలలనుంచి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన నిమిత్తం విద్యార్థులు, ఎన్. జి. ఓ. లు, ముక్కోటి ఆంధ్ర ప్రజానీకం మహోన్నతమైన ఉద్యమాన్ని నడుపుతున్నప్పటికీ, ఆంధ్రప్రాంతం కాంగ్రెసు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్లమెంటు సభ్యులు, జిల్లాపరిషత్తు అధ్యక్షులు పట్టణ కాంగ్రెసు పార్టీకి రాజీనామాలు ఇచ్చి ప్రత్యేక రాష్ట్ర నిర్మాణాన్ని వెంటనే చేయవలెనని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినప్పటికీ ఈనాటివరకు ప్రజాభిప్రాయాన్ని గుర్తించక, ప్రత్యేక రాష్ట్ర నిర్మాణానికి సుముఖతను చూపని కేంద్ర ప్రభుత్వం చర్యను పీడుగర్హిస్తూ తీర్మానించారు.

ప్రజాస్వామ్య సిద్ధాంతాన్ని అనుసరించి ఆంధ్రలో ఇంకా మారణ హోమం ప్రజ్వరిల్లకుండా ప్రజాభిప్రాయాన్ని గుర్తించి సత్వరమే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని నిర్మించవలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కోరుతూ వీరు తీర్మానించారు.

ప్రత్యేక రాష్ట్ర నిర్మాణం జరిగేవరకు పోరాటాన్ని అహింసా ఎల్లలతో ఉధృతం చేయవలెనని పహాయివిరాకరణ ఉద్యమాన్ని జయప్రదంగా నిర్వహించవలెనని వీరు నిర్ణయించారు.

ఆంధ్రోద్యమం చల్లబడుతున్నదట

నలుగురు మాజీ మంత్రుల ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 31— రాష్ట్రంలోని తాజా పరిస్థితిని గురించి తెలియజేసేనిమిత్తం ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రులు నలుగురు హోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె.సి. పంత్‌ను కలుసుకున్నారు.

ప్రత్యేకాంధ్ర ఉద్యమం ఇప్పటికే బాగా అణగారిపోతున్నదని వీరు చెప్పారు. ఉమ్మడి రాష్ట్రాన్ని కాపాడాలంటే పరైక్యరాష్ట్రపరిధిలోనే కేంద్రం ఒక పరిష్కారం తీసుకొనాలని వీరు మాటాడారు.

శ్రీ పంత్‌ను కలుసుకున్న మాజీ మంత్రులు శ్రీయుతులు ఎం.వి. కృష్ణారావు, టి. శ్రీరామమూర్తి, సోమశేఖర్, పి. వి. చౌదరి, కేంద్ర నాయకులను కలుసుకోనడానికి సమైక్యకాదాదులైన కొందరు లెజిస్లేటర్లు కూడా ఇక్కడికి వచ్చారు.

శ్రీ రావు. ఆయన సహచరులు కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మను కూడా కలుసుకుంటారు.

కృష్ణాజిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు

ఫిబ్రవరి 11 వరకు మూసివేత

విజయవాడ, జనవరి 31— జిల్లా లో పరిస్థితి పాఠశాలలోనికి అన్ని ప్రభుత్వ, ప్రభుత్వ సహాయంతో నడుస్తున్న విద్యా సంస్థలను ఫిబ్రవరి 11 వరకు మూసివేస్తూ జిల్లా కలెక్టరు నేడు ఉత్తర్వు జారీచేశారు.

లారీ డీకొనడంవల్ల కాన్‌స్టేబిల్ దుర్మరణం

విజయవాడ, జనవరి 31— పట్టణట్రాఫిక్ కానిస్టేబుల్ శ్రీ టి. ఎస్. ఆర్. మూర్తి ఈ నెల 24 వ తేదీ అర్ధరాత్రి ఒక లారీ గుద్దుకొనగా మరణించాడని పోలీసు అధికారులు జరిపిన విచారణవల్ల తేలింది పోలీసు అధికారులు తెలియచేశారు.

కానిస్టేబిల్‌ను డీకొన్న లారీని, డ్రైవరును పట్టుకోడానికి ప్రయత్నాలు జరుగుతున్నవని వారు తెలియచేశారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరితో శ్రీ బ్రహ్మానందరెడ్డి చర్చలు

బొంబాయి, జనవరి 31— ఆంధ్రప్రదేశ్ మాజీముఖ్యమంత్రి, అరబ్ ఫైనాన్స్ కమిషన్ చెయిర్మన్ శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడిక్కడి రాజభవన్ వద్ద రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకున్నారు.

ఆయన శ్రీ గిరితో 25 నిమిషాలకు పైగా చర్చలు జరిపారు.

శ్రీ రెడ్డి శ్రీ గిరితో ఆంధ్రప్రదేశ్ పరిస్థితిని గురించి చర్చించినట్లు తెలుస్తున్నది.

ఢిల్లీ పయనం

ఆంధ్రప్రదేశ్ ఫైనాన్స్ కమిషన్ చెయిర్మన్, మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి బొంబాయి పర్యటన అర్ధంతరంగా ముగించుకుని రేపు ఉదయం ఢిల్లీ బయలు దేరుతున్నారు.

అంతకుముందు కార్యక్రమం ప్రకారం శ్రీ రెడ్డి రేపు సాయంత్రం వరకు బొంబాయిలో వుండి, గుజరాత్ ప్రభుత్వంతో చర్చలకు అహ్మదాబాద్ వెళ్ళవలసివున్నది.

శ్రీ వి. పి. నాయక్‌తో చర్చల అనంతరం శ్రీ బ్రహ్మానందరెడ్డిని విలేకరులు ఢిల్లీ ప్రయాణం సంగతి ప్రశ్నించగా, ఆయన సమాధానం చెప్పలేదు.

ఆంధ్రప్రదేశ్ సంప్రతింపులపై ఎందుకు మౌనంగా వుంటున్నారని ప్రశ్నించగా, "కొన్నిసార్లు మౌనమే పనికివస్తుంది" అని శ్రీ రెడ్డి అన్నారు.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమ రెండవఘట్టం

ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభించాలని సంఘర్ష సమితి నిర్ణయం

హైదరాబాద్, జనవరి 31— ఆంధ్రప్రదేశ్ విడిపోక కోరికను ఫిబ్రవరి 15కల్లా అంగీకరించకపోతే ప్రత్యేక తెలంగాణా ఉద్యమ రెండవ ఘట్టాన్ని ప్రారంభించాలని జనవరి 30 న తెలంగాణా సంఘర్ష సమితి ఉద్దేశిస్తున్నది.

ఉద్యమ రెండవ ఘట్టంలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలవద్ద పికెటింగ్, ధరణాలు, పన్నుల నిరాకరణ కార్యక్రమాలు పుంటాయని సంఘర్ష సమితి కన్వీనర్ శ్రీ ఎ. లక్ష్మీనారాయణ చెప్పారు. సమితి నిర్ణయాన్ని ఆయన పత్రికా విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

వేర్పాటువాదులతో కేంద్ర నాయకత్వం రౌండ్ టేబుల్ చర్చలు

సి. పి. ఐ. నాయకుల వ్యతిరేకత

న్యూఢిల్లీ, జనవరి 31— రాష్ట్ర విభజన కోరుతూ దౌర్జన్య చర్యలు, హింసాయుత చర్యలు అవలంబిస్తున్న శక్తులతో కేంద్ర ప్రభుత్వ నాయకులు రౌండ్ టేబిల్ చర్చలు జరపడానికి తీసుకునే చర్యలను ఆంధ్రప్రాంతానికి చెందిన కమ్యూనిస్టు నాయకులు వ్యతిరేకించారు.

చర్చలకోసం తీసుకునే ఏ చర్యఅయినా అత్యధిక సంఖ్యాక ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమయిన ప్రత్యేక వాదానికి మార్గం చూపించినట్లవుతుందని సి. పి. ఐ. జాతీయ సమితి కార్యదర్శి శ్రీ వీలం రాజశేఖరరెడ్డి, రాష్ట్ర సమితి కార్యదర్శి శ్రీ రాజ్ బహదూరి గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్ర సమగ్రత విషయంలో దృఢమైన వైఖరితో వుండాలని వారు కేంద్రాన్ని కోరారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ శంకర గిరి ఇటీవల రాష్ట్రంలో పర్యటించి ప్రత్యేక వాదనాయకులతో చర్చలు జరపడంవల్ల, కేంద్ర ప్రభుత్వంలోని కొన్నివర్గాలు ఊగిసలాట పైఖరిని అవలంబిస్తున్నారనే అభిప్రాయం కలుగుతోందని వారన్నారు.

రాష్ట్ర విభజనవల్ల రాజధాని, నదీజలాల పంపిణీవంటి పెక్కు సమస్యలు తలెత్తుతాయని శ్రీ రెడ్డి, శ్రీ గౌడ్ తెలియజేశారు. విభజన తరుగువున్న రాష్ట్ర వనరులను హరించి వేస్తుందని, అభివృద్ధి కుంటుపడుతుందని వారన్నారు.

విభజనవల్ల ప్రాంతీయ ధోరణులు, పిచ్చిస్థానిక దోపిడులు తలెత్తుతాయని, దేశం అంతా ఉద్యమాలలో మునిగిపోతుందని వారు హెచ్చరించారు.

రాష్ట్రంలో పెజారిటీ వర్గమైన కార్మిక, కర్షక వర్గాలు విభజనకు వ్యతిరేకమని వారు చెప్పారు. మధ్య తరగతికి పైవారు, ప్రభుత్వోద్యోగులు, విద్యార్థులలో ఒక వర్గం ప్రత్యేక రాష్ట్రోద్యమంలో పాల్గొంటున్నాయని. దీనికి కారణం మితవాద శక్తులు కావాలని పుష్పించిన గందరగోళమేనని వారన్నారు

ఈ ప్రత్యేక రాష్ట్రోద్యమం నిర్వహణలో ఆర్. ఎస్. ఎస్. ప్రముఖ పాత్ర వహిస్తున్నదని వారు ఆరోపించారు.

ప్రత్యేకరాష్ట్ర వాదులతో చర్చలకు పయత్నాలు

ఈ వారాంతంలోగాని, వచ్చేవారంలో గాని శ్రీ సుబ్బారెడ్డి ప్రభృతులకు ఆహ్వానం

హైదరాబాద్, జనవరి 31— రాష్ట్రంలో ఏర్పడిన ప్రస్తుత సంక్షోభంపై చర్చలకు ప్రత్యేకాంధ్ర కాంగ్రెస్ నాయకులను అధిష్ఠానవర్గం ఈ వారాంతంలోగాని, వచ్చే వారారంభంలోగాని ఢిల్లీ పిలిపించగలదని ఇక్కడి రాజకీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

అన్ని అంశాల పరిశీలనకు అవకాశమిస్తూ వేర్పాటు వాదులతో చర్చలకు సిద్ధంగా వున్నట్టు కేంద్ర నాయకులు పెక్కు హామీలు ఇవ్వడంతో శ్రీ సుబ్బారెడ్డి ప్రభృతులు ఢిల్లీకి చర్చలకు వెళ్ళడానికి పెద్దగా సంతం పట్టకపోవచ్చునని తెలుస్తున్నది.

ఈ విషయంలో కేంద్రం విజ్ఞప్తి పట్ల ప్రత్యేక రాష్ట్రవాదులైనకాంగ్రెస్ నాయకుల వైఖరి ప్రోత్సాహకరంగా వున్నదని తెలుస్తున్నది.

తమ కోర్కెను కేంద్రం ఫిబ్రవరి అయిదవ తేదీలోగా అంగీకరించాలని ప్రత్యేక రాష్ట్ర నాయకులు అల్టిమేటమ్ ఇచ్చినందువల్ల అధిష్ఠానవర్గం వారిని ఆ తేదీకి ముందే చర్చలకు ఆహ్వానించే అవకాశం వున్నట్టు తెలుస్తున్నది.

నిశిరాత్రిలో కూడా రేడియో స్టేషన్‌వద్ద పికెటింగ్

సి. ఆర్. పి. లాఠీచార్జిలో మహిళలకు గాయాలు

విజయవాడ జనవరి 31— నేటి అర్ధరాత్రి సమయంలో కూడా మహిళలు ఆకాశవాణి విజయవాడ కేంద్రం వద్ద పికెటింగ్ జరుపుతూనే వున్నారు.

బరిలో వృద్ధులు, బాలికలు, విద్యార్థులు రోడ్డుపై కూర్చుని నినాదాలు చేస్తున్నారు.

రేడియో స్టేషన్‌కు వెళ్ళే రహదారిపై రాకపోకలను పోలీసులు అనుమతించడం లేదు. సి. ఆర్. పి. రోడ్డుపై నిలబడి ఎవరినీ అరిహదారిపై వెళ్ళనివ్వడంలేదు.

సి. ఆర్. పి. రోడ్డుపై ఒక గొడగా నిలబడి వున్నారు. ఆ గొడకు కొద్ది అడుగులలోనే మహిళలు పికెటింగ్ జరుపుతున్నారు.

అంతకు పూర్వం సి ఆర్. పి. జరిపిన లాఠీచార్జిలో కొందరు మహిళలు గాయపడ్డారు.

విజయవాడలో 144 సెక్షన్ అమలు

("ఆంధ్రజ్యోతి" పత్రికవిధి)

విజయవాడ, జనవరి 31— విజయవాడ పట్టణంలో ఆకాశవాణి కేంద్రం, రైల్వే స్టేషన్ సమీపంలో మూడువందల గజాల లోపులో నేటి అర్ధరాత్రినుంచి ఏడవ తేదీ అర్ధరాత్రివరకు 144వ సెక్షన్ అమలువరిచినట్టు ఆ ప్రాంతంలో అయిదుగురుకంటె ఎక్కువగా ప్రజలు సమావేశం కారాదని సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేశారు.

నేటి అర్ధరాత్రినుంచి ఫిబ్రవరి ఏడవ తేదీ అర్ధరాత్రివరకు పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అమలువరిచినట్టు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ శ్రీరామ్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు.

ఎవరైనా సభలు, ఊరేగింపులు జరుపదలచినవారు ముందుగా స్థానిక డిప్యూటీ సూపరింటెండెంట్ వద్దనుంచి లిఖిత పూర్వక అనుమతి పొందవలసి వుంటుందని ఆ ప్రకటనలో తెలియచేశారు.

విజయవాడ క్రైస్తవ సంఘం ప్రతినిధుల మద్దతు

విజయవాడ, ఫిబ్రవరి 1— ఆంధ్రప్రా. తమ ప్రజలు ప్రత్యేక రాష్ట్ర సాధనకై చేస్తున్న ఉద్యమంతో తాము ఏకీభవిస్తున్నట్టు విజయవాడ క్రైస్తవ సంఘం ప్రతినిధులు తెలిపారు.

ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం తప్ప మరి ఏ ఇతర మార్గంలేని పరిస్థితులు ఇప్పుడేర్పడ్డాయని. ప్రాణాలకు, ఆస్తులకు నష్టం కలుగకుండా ప్రజల కోరికను కేంద్ర ప్రభుత్వం వెంటనే గుర్తించి ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు.

పోలీసు కాల్పులలో గాయపడినవారిపట్ల సంతాపం తెలియచేశారు.

గంగాయపల్లి రైల్వే స్టేషన్ మాస్టర్ గది దగ్ధం

ప్రత్యేక ఆంధ్ర ఆందోళనకారుల చర్య: పెక్కు రికార్డులు, ఇతర పరికరాలు ధ్వంసం

("ఆంధ్రజ్యోతి" పత్రికవిధి)

కడప, ఫిబ్రవరి 1— ప్రత్యేక ఆంధ్ర ఉద్యమకారులు 30 మందికి పైగా నిన్న ఇక్కడికి పదిమైళ్ళ దూరంలో వున్న గంగాయపల్లె రైల్వే స్టేషన్‌లో స్టేషన్ మాస్టర్ గదికి నిప్పు అంటించారు. స్టేషన్ రికార్డులు దగ్ధమయాయి. ఎలక్ట్రికల్, ఇతర భాగాలు, రిలే అటోమేటిక్ పరికరాలు బాగా దెబ్బ తిన్నవి.

నిప్పుపెట్టిన ఆందోళనకారులు స్టేషన్ మాస్టర్ గదిలోని ఒక బ్లాక్ టెలిఫోన్‌ను, ఒక కంట్రోల్ టెలిఫోన్‌ను తీసుకు పోయారు.

తన గది పరిపాలన డ్యూటీలో వున్న పోలీసుపై పడిన తరువాత, రైల్వే ప్లాట్ ఫారమ్‌పైన ప్రవేశించిన ఆందోళనకారులు, తన గది తలుపు తెరవవలసిందిగా ఆందోళనకారులు కోరారని స్టేషన్ మాస్టరు తెలిపారు. గది తలుపు తెరవకపోతే "నీ అంతు చూస్తామని" బెదరించినట్టు ఆయన చెప్పారు. అప్పుడు తాను నిస్సహాయుడనని, అందువల్ల తలుపు తెరచానని. ఆందోళనకారులు అప్పుడు రికార్డులపై కిరోసిన్‌పోసి, నిప్పు పెట్టారని అన్నారు. తరువాత గదికి నిప్పు పెట్టారని చెప్పారు.

ఈ వార్త తెలిసి జిల్లా కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులు వెంటనే సి.ఆర్.పి. దళాలతో స్టేషన్‌కు హుటాహుటిన వెళ్ళారు. కడప ఫైర్ బ్రిగేడ్ వెళ్ళి మంటలు ఆర్పివేసింది. పత్రికా విలేకరులు కూడా స్టేషన్‌ను చూసివచ్చారు. జిల్లా కలెక్టర్ ఒక ప్రయివేట్ కారును ఈ సందర్భంగా స్వాధీనపరచుకున్నారు. కారు డ్రైవరును అరెస్టు చేయవలసిందిగా ఉత్తర్వులు జారీచేశారు.

దాదార్—మద్రాసు ఎక్స్‌ప్రెస్ రైల్వే స్టేషన్‌దాటి వెళ్ళిపోయిన తరువాత రాత్రి 12-15 గంటలకు స్టేషన్‌కు ఆందోళనకారులు నిప్పుపెట్టారు.

"గెజిటెడ్ ఉద్యోగుల సమ్మె చట్ట విరుద్ధం"

ప్రభుత్వ గెజిటెడ్ ఆఫీసర్ల సమ్మె చట్ట విరుద్ధమని కడప జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ శ్రీ ఎ. వి. చంద్రమౌళి నిన్న తెలిపారు.

పెక్కుమంది అధికారులు ఒత్తిడివల్లనే సమ్మె నోటీసులు పంపినట్టు తనకు అందిన సమాచారం వెల్లడిస్తున్నదని ఆయన అన్నారు.

మొన్న తనను కలుసుకున్న ఎనిమిదిమంది ఆఫీసర్లు. కలెక్టర్ ఆఫీసులో తనతోపాటు మృతవీరులకు నివాళులు అర్పించారని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

నెం. 3/72-73

దిగువ తెలియపర్చబడిన పనులకు సీలువేసిన కవర్లలో టెండర్లు పి. డబ్లు. డి. (ఆర్. & బి.), రైల్వేలు మరియు మునిసిపాలిటీలలో రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎ. పి. ఎస్. ఆర్. టి సి విజయవాడ-2 వారిచే కోరబడుచున్నవి. టెండర్లు పైవారి ఆఫీసునందు 15-2-1973వ తేదీ మధ్యాహ్నం గం. 3.00ల వరకు తీసుకొనబడి తిరిగి అదేరోజు మధ్యాహ్నం గం. 3.30 లకు టెండర్లు తెరవబడును. 1 నుంచి 6 వరకుగల అయిటములకు 8-2-1973 నుండి మరియు మిగిలిన అయిటములకు 15-2-1973 వరకు టెండరు ఫారములు లభించును.

వరుస నెం.	పనియొక్క వివరము	కంట్రాక్టు పైపు డిపాజిట్ రు.	ఎర్నెస్టు మనీ డిపాజిట్	టెండరు షెడ్యూలు అరిదు	టెండర్లు తెరచు తేదీ
1.	విజయవాడ డిపోవద్ద ఇంప్రూవు మెంట్లు మరియు ఎలక్ట్రికల్ రీ వైరింగ్	K2	520/-	6.00	15.2.1973
2.	కడపలోని డిపో యార్డుకు లెవలింగ్, సోలింగ్ మరియు మెటలింగ్	K2	1,720/-	6.00	15.2.1973
3.	ఖమ్మంలోని బస్ స్టేషన్‌కు 4'.0" ఎత్తుగల కాంపౌండ్ వాల్ నిర్మాణము	K2	385/-	6.00	15.2.1973
4.	గుంటూరువద్ద పెయింటర్ మరియు ట్రిమ్మింగ్ షెడ్డులకు 2 రూములు నిర్మించుట	K 2	'30/-	6.00	15.2.1973
5.	గుంటూరు-II డిపో యొక్క ముందు మరియు వెనుకప్రక్కన సి. సి. పేవ్‌మెంటు	K 2	665/-	6.00	15.2.1973
6.	గుంటూరు-II వద్ద డిపోకు ఆర్. సి. సి. ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణము	K 2	230/-	6.00	15.2.1973
7.	అనంతపురం బస్ డిపోకు ఎం.ఎస్. ట్రస్సెస్ మరియు ఎ. సి. షీటింగ్.రూఫింగ్‌తో 50' X 120' గారేజ్ నిర్మాణ మరియు ఎరక్షన్	L. S.	1,130/-	6.00	22.2.1973
8.	చిత్తూరు బస్ డిపోకు ఎం.ఎస్. ట్రస్సెస్ మరియు ఎ. సి. షీటింగ్.రూఫింగ్‌తో 50' X 120' గారేజ్ నిర్మాణ మరియు ఎరక్షన్	L S.	1,130/-	6.00	22.2.1973
9.	కడప బస్ డిపోకు ఎం. ఎస్. ట్రస్సెస్ మరియు ఎ. సి. షీటింగ్.రూఫింగ్‌తో 50' X 120' గారేజ్ నిర్మాణ మరియు ఎరక్షన్	L.S.	1,130/-	6.00	22.2.1973
10.	అనంతపురంవద్ద గారేజ్‌లో సివిల్ వర్క్సు వివిధ అయిటములు	K 2	3,900/-	6.00	1.3.1973
11.	కడపవద్ద గారేజ్‌లో సివిల్ వర్క్సు వివిధ అయిటములు	K 2	3,850/-	6.00	1.3.1973
12.	చిత్తూరు వద్ద గారేజ్‌లో సివిల్ వర్క్సు వివిధ అయిటములు	K 2	3,750/-	6.00	1.3.1973
13.	అనంతపురం వద్ద బస్ డిపోకు ఎం సి. ఆఫీసు మరియు స్టోర్సు నిర్మాణము	K 2	3,320/-	6.00	8.3.1973
14.	కడపవద్ద బస్ డ

రాపూర్‌లో సిండికేట్ బ్యాంకి, పోస్టు ఆఫీసులపై దాడి

ఆందోళనకారులచే ఫర్నిచర్, రికార్డు దగ్ధం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఫిబ్రవరి 1—రాపూరులో నిన్న ఆందోళనకారులు సిండికేట్ బ్యాంకి, పోస్టు ఆఫీసులపై దాడిచేసి ఫర్నీచరును, పాత రికార్డులను వెలుపలికి తీసుకొనివచ్చి తగులబెట్టారు.

అయితే, వాటి భవనాలకు ఎట్టి నష్టం వాటిల్లలేదు. ఈ సందర్భంలో ఎవరినీ అరెస్టు చేయలేదు.

అదనపు పోలీసు దళాల తరలింపు

నెల్లూరు నుంచి రాపూరుకు అదనపు పోలీసు దళాలను తరలించారు. రాపూరులో శాంతిభద్రతలు ముందుమూడ ఆందోళన కారులు ఏకీభవించి చేశారు.

పమ్మెలో పాల్గొనని గెజిటెడ్ ఉద్యోగుల సామూహిక బహిష్కరణ కూడా ప్రారంభించారు. తహసీల్దార్ ఇంటికి మంచినీటి సరఫరాను కూడా ఆపివేశారు.

ఆర్.ఎం.ఎస్. ఆఫీసును నిరవధికంగా మూసివేశారు.

శ్రీ జి. గంగాధరరెడ్డి విడుదల

నెల్లూరు జిల్లా జైలు నుంచి నిన్న మంగళగిరి సమితి అధ్యక్షుడు శ్రీ జి. గంగాధరరెడ్డి విడుదల కాగానే అయినకు నెల్లూరు ప్రజలు ఘనంగా స్వాగతం చెప్పారు. టౌన్ హాల్‌లో ఏర్పాటుచేసిన బహిరంగసభలో శ్రీ గంగాధరరెడ్డి మాట్లాడుతూ జిల్లా జైలులో తగు సౌకర్యాలు లేవని అన్నారు.

ఇందిరా గాంధిపై అంధ్రులకు ఎట్టి కక్ష లేదని, ప్రత్యేక రాష్ట్రం కోసం కేంద్ర ప్రభుత్వంతో పోరాడుతున్నామని అయన అన్నారు.

రాష్ట్రపతి పాలన విధించిన తర్వాత కూడా రాష్ట్రంలో పెక్కు చోట్ల పోలీసు కాల్పులు జరగడం, పలువురిని అరెస్టు చేయడంవల్ల శ్రీ గంగాధరరెడ్డి విచారం వెలిబుచ్చారు.

ఆంధ్రరాష్ట్ర సమస్యపై ఢిల్లీలో చర్చలు జరిగిన సమయంలో ఆ చర్చలకు కాంగ్రెసుపార్టీని మాత్రమేగాక, ఉద్యమంలో పాల్గొన్న అన్ని పార్టీలను ఆహ్వానించాలని అయన కోరారు.

ఈ సభకు జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా, శాసనసభ్యుడు శ్రీ ఎన్. శ్రీనివాసులరెడ్డి కూడా ప్రసంగించారు.

"ఉద్యమాన్ని పూర్తిగా బలపరచండి"

రాపూర్ సభలో పలువురు నాయకుల ఉద్బోధ

రాపూరులో మొన్న రాత్రి జరిగిన ఒక సభలో శాసనసభ్యులు శ్రీ రామగోపాలరెడ్డి జిల్లాలోని అంధ్రోద్యమ నాయకులు శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, శ్రీ ఎన్. శ్రీనివాసులరెడ్డి, కె. వెంకటరెడ్డి, శ్రీ రేపాల దశగిరిరామిరెడ్డి, శ్రీ వి. పాపిరెడ్డి ప్రభృతులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రత్యేక రాష్ట్రంకోసం జరుగుతున్న ఆందోళనలో సహకరించాలని, అవసరమైతే తమ ప్రాణాలను దారబోయడానికి కూడా వెనుదీయరాదని శ్రీ రామగోపాలరెడ్డి రాపూర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జైళ్ళలో వున్న నాయకులను విడుదల చేసి, ఉద్యోగులపై గైకొన్న చర్యలను ఉపసంహరించుకొనేవరకు చర్చలకు సమ్మతించరాదని అయన ఉద్ఘాటించారు. చర్చలలో విద్యార్థినాయకులతో సహా అందరినీ ఆహ్వానించాలని అయన కోరారు.

ప్రజలు పన్నులు చెల్లించరాదని, విద్యార్థులు స్కూలు ఫీజులు కట్టరాదని, ఇతర ప్రాంతాలకు జీవితావసర వస్తువుల రవాణా జరగకుండా చూడాలనికూడా శ్రీ రామగోపాలరెడ్డి కోరారు.

అయిదవ లేదీ తర్వాత సభ్యత్వానికి రాజీనామా

కావలి, స్థానిక శాసనసభ్యుడు శ్రీ సువ్వల వెంకటరత్నం నాయుడు అయిదవ తేదీ తర్వాత తమ సభ్యత్వాలకు రాజీనామా చేయగలమని శ్రీ రామగోపాలరెడ్డి ప్రకటించారు.

శ్రీ గోపాలకృష్ణారెడ్డి ప్రసంగం

జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి ప్రసంగిస్తూ ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం ఆంధ్రులు తమ జీవితాలను అంకితం చేశారని అన్నారు. ఇది ప్రజా ఉద్యమం కాని, ఎ ఒక్కపార్టీ జరుపుతున్న ఉద్యమం కాదని అయన చెప్పారు.

ఆంధ్ర ప్రాంతంవారి డబ్బు తెలంగాణా ప్రాంతంలో ఖర్చుచేసి, రాజధానిలో ఆంధ్రులను రెండవ తరగతి పౌరులుగా పరిగణించారని శ్రీ గోపాలకృష్ణారెడ్డి విమర్శించారు. దీనికు ముఖ్యమంత్రి, అయిన అనుయాయుల వైఖరింపుం బాధ కలిగిపోయినదని అయన చెప్పారు.

సమ్మెకు నాయకులు దొంగిలమూతి వాదీలో వున్నారని అనుస్త



విజయవాడ రేడియో స్టేషన్‌వద్ద బందరు రోడ్డుపై సి. ఆర్. పి. కాపలా

"రాష్ట్ర విభజనకు సూత్రప్రాయంగా ప్రదాని అంగీకరిస్తేనే సంభాషణలు"

నరసాపురంలో శ్రీ తెన్నేటి విశ్వనాథం పునరుద్ఘాటన

నరసాపురం, ఫిబ్రవరి 1— పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం కాలేజి ఆవరణంలో మొన్న జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ, ప్రధాని ముందుగా సూత్రప్రాయంగా రాష్ట్ర విభజనకు అంగీకరిస్తేనే కాని రెడ్‌టేపిల్ పంచ్రతింపులు ప్రసక్తే లేదని పునరుద్ఘాటించారు.

అట్టి ప్రకటనే కాకుండా, దరిమిలా అసెంబ్లీని రద్దుపరిచి కొత్తగా ఎన్నికలను జరపడానికి ఆర్డినెన్స్ జారీచేయవలెనని, అంతవరకు ఉద్యమం ఆగేదిలేదని అయిన స్పష్టపరిచారు.

యావన్మంది ఒకేదీక్షతో, శక్తివంతలేకుండా, ఎరిపూర్ణంగా, అహింసాయుత మార్గాలలో ప్రభుత్వం కార్యకలాపాలను స్తంభింపచేయవలసినదిగా శ్రీ విశ్వనాథం విజ్ఞప్తి చేశారు.

పిఠేదాలను విన్నవించి, ఏకోన్ముఖులై ఎట్టి పిమర్శలకు తావులేకుండా, గిమ్మం చేరేవరకు కృషి సలపవలసినదిగా అయిన కోరారు.

కాము, శ్రీ సుబ్బారెడ్డి, శ్రీ లక్ష్మన్న రెండు, మూడు రోజులలో ఉమ్మడి కార్యక్రమాన్ని రూపొందించగలమన్న ఆశాభావాన్ని శ్రీ తెన్నేటి వ్యక్తపరిచారు.

ప్రధాని పంచసూత్ర పథకం మార్పులను తాము అడగడంలేదని, ఏకసూత్రమైన రాష్ట్రం విభజననే తాము కోరుతున్నామని, ప్రధాని తమ వాంఛ నెరవేర్చుకోవడానికి సీ. ఆర్. పి. పి. పంపి మారణహోమం జరిపించడం దురదృష్టకరమని శ్రీ విశ్వనాథం చెప్పారు.

శ్రీ పసల సూర్యచంద్రరావు మాట్లాడుతూ, వ్యక్తిత్వంలో, ఆవేశపూరితులు కాకుండా ఉద్యమంలో వ్యవహరించవలసినదిగా కోరారు.

ప్రజల అభీష్టం నెరవేరేరోజు రాబోతదని, రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అనతికాలంలోనే రాష్ట్ర అభివృద్ధికి తొడ్పడ గలరన్న ఆశాభావాన్ని అయిన వ్యక్తపరిచారు.

శ్రీ కె. రాజారావు యువకులను ఆవేశపూరిత సంఘటనలకు లోనుకాకుండా శాంతియుతంగా ఉద్యమ నిర్వహణను కొనసాగించవలసినదిగా కోరారు.

సభకు స్థానిక పై. ఎన్. ఎం. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ కె. సన్యాసయ్య అధ్యక్షత వహించారు.

సభకు శాసనసభ్యులు శ్రీ యర్రా నారాయణస్వామి (బెనర్జీ) కూడా హాజరయ్యారు.

తొలుత శ్రీ విశ్వనాథం, శ్రీ సూర్యచంద్రరావు ఇటీవల కాల్పులలో మరణించిన శ్రీ రామారావు కుటుంబ సభ్యులను, తూపాకిగుండువల్ల గాయపడిన శ్రీ సత్యనారాయణను పరామర్శించారు.

మృతవీరుడు శ్రీ రామారావు స్మారక చిహ్నంగా నెలకొల్పిన స్తూపాన్ని శ్రీ రామారావు చౌక్‌లో శ్రీ విశ్వనాథం ఆవిష్కరించారు.

నాయకులకు ఇక్కడికు రాగానే మున్సిపల్ కౌన్సిల్ చెయిర్మన్ శ్రీ చిదుకూరి లక్ష్మణరావు, కార్యావరణ సమితి అధ్యక్షులు శ్రీ చావలి సూర్యప్రకాశరావు, మొగల్తూరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ చేగొండి సత్యనారాయణమూర్తి, న్యాయవాది శ్రీ గ్రంథి శేషవరమూర్తి తదితరులు స్వాగతం పలికారు. నాయకులు వెంట యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నాను శిగిరిరావు కూడా వచ్చారు.

నరసాపురంలో బ్యాంకుల మూసివేత

నరసాపురం, ఫిబ్రవరి 1— మొన్న ఇక్కడ బ్యాంకులు, పోస్టాఫీసు పనిచేయలేదు. అయితే ప్రదర్శకులు ఈ రోజున వాటిని మూసివేయించారు. వారంలో మూడు రోజులు సోమవారం, బుధవారం, శుక్రవారాలలో పని చేయడాని ఆందోళనకారులు అనుమతించినట్టు తెలుస్తున్నది.

"అసెంబ్లీ రద్దుచేసి ఎన్నికలు జరపాలి"

పాలకొల్లుసభలో శ్రీ తెన్నేటి సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పాలకొల్లు, ఫిబ్రవరి 1— పట్టణ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో నిన్న ఇక్కడ బహిరంగసభ జరిగింది. మునిసిపల్ చైర్మన్ శ్రీ కె. రామనరసింహులు అధ్యక్షత వహించారు.

కోడూరు సమితి అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, నరసాపురం మునిసిపల్ చైర్మన్ శ్రీ సి. హెచ్. లక్ష్మణరావు, శ్రీ సి. హెచ్. సూర్యప్రకాశరావు, శ్రీ సి. హెచ్. సూర్యారావు వేదిక నలంకరించారు.

ఇటీవల ఇక్కడ పోలీసు కాల్పులలో మృతిచెందిన శ్రీ అర్. మాణిక్యాలరావు స్మృత్యర్థం సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది.

శ్రీ పసల సూర్యచంద్రరావు ప్రసంగిస్తూ, ప్రత్యేకాంధ్ర ఉద్యమానికి తప్పక విజయం లభిస్తుందన్నారు. ప్రజలు విగ్రహం కోల్పోకుండా, ఓర్మితో శాంతియుతంగా పోరాటం కొనసాగించాలని అయిన విజ్ఞప్తి చేశారు. ఈ ఉద్యమం ఎవరిపైనా ద్వేషంతో ప్రారంభించిందికాదని, ముక్కోటి ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకే సాగుతున్నదని అన్నారు. దౌర్జన్యం, ద్వేషాలు, పార్టీ రాజకీయాలకు అతీతంగా ఉద్యమాన్ని కొనసాగించాలని అయిన చెప్పారు. ప్రత్యేక రాష్ట్రానికి ఒప్పుకుంటేనే కేంద్రంలో చర్చలు జరిపాలన్నారు. ఎన్నో త్యాగాలకు సిద్ధం కావాలని అయిన ఉద్బోధించారు.

తర్వాత శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగిస్తూ, ప్రత్యేక రాష్ట్రం సాధించుకోగల పనిలో ఎట్టి సంజోహం లేదని 10, 15 రోజులలోనే రాష్ట్రం ఏర్పడుతుందని అన్నారు.

ప్రభుత్వాన్ని అన్నివిధాలా స్తంభింపజేయాలని అయిన విజ్ఞప్తి చేశారు. తహసీల్దార్లు, కలెక్టర్లు కూడా ఉద్యమంలో పాల్గొనాలని అయిన కోరారు. పన్నులు కట్టవద్దని అయిన సూచించారు. ఎన్. జి. ఓ. లకు ఇతోధికంగా సహాయం చేయవలసిందిగా శ్రీ విశ్వనాథం ప్రజలను విలువు ఇచ్చారు.

శాసనసభ రద్దుచేసి, 21 రోజులలో ఎన్నికలు జరపడానికి రాష్ట్రపతి ఆర్డినెన్స్ తీసుకురావాలని, లేదా ప్రస్తుత లెజిస్లేటర్లు శాసన సభ సభ్యత్వాలకు రాజీనామా చేయాలని అయిన సూచించారు.

పాలకొల్లు లెస్‌మిల్లర్లు పోలీసు కాల్పులలో మృతిచెందిన శ్రీ మాణిక్యాలరావు భార్యకు వెయ్యి రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఎన్. జి. ఓ.లకు 60 వేల రూపాయలు ఋణంగా ఇవ్వాలనుమని ప్రకటించారు.

ఎన్.జి.ఓ.ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం.ఎ. బాదర్ నాయకత్వాన ఎన్.జి.ఓ లు నిన్న జిల్లా కలెక్టర్ ఎ. ఎ. పద్దకు వెళ్ళి సమ్మెలో చేరవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

అనంతరం కలెక్టర్ పి.ఎ. శ్రీ కె. వెంకటశివయ్య, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ బి. రామారావు, సిరస్తాదార్ శ్రీ పి. కృష్ణారావు, జిల్లా సప్లయి ఆఫీసర్ శ్రీ ఎ. రెడ్డెప్పు, నెల్లూరు తహసీల్దార్ శ్రీ జి. రామమూర్తి, కోవూరు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ ఎం. ఎస్. రహమాన్ ప్రభృతులు ఫిబ్రవరి 1వ తేదీనుంచి సమ్మెలో చేరడానికి సమ్మె నోటీసులపై సంతకాలు చేశారు. ఆ తర్వాత ఆందోళనకారులు ఆ నోటీసులను తీసుకొని వెళ్ళారు.

ఢిల్లీ విలేకరులతో ఆంధ్ర ఐక్య విద్యార్థి ప్రతినిధుల చర్చ

విజయవాడ, ఫిబ్రవరి 1— ఢిల్లీనుంచి వచ్చిన "స్టేట్స్‌మన్" విలేకరులతో ఆంధ్ర ఐక్య విద్యార్థి సంఘం ప్రతినిధులు శ్రీ రామకృష్ణ, అబ్దుల్ ఖలీల్ మొన్న రెండు గంటలపాటు హోటల్ నటరాజ్‌లో చర్చించారు. ముల్కీ రూల్సువల్ల ఆంధ్రలో ఉద్భవించిన తీవ్ర పరిణామాలను గురించి, ప్రత్యేకాంధ్ర నిర్మాణావశ్యకత గురించి వారికి వివరించారు.

ఈ విలేకరులు ముల్కీ రూల్సు ఆంధ్రులకు నష్టదాయకమని ఒప్పుకొన్నారు. ఎం. ఎల్. ఎలు తమ శాసన సభ్యత్వాలకు రాజీనామా ఇచ్చినంత మాత్రాన ఉద్యమం సమసిపోతాందని, అప్పుడు రాష్ట్రపతిపాలన దీర్ఘకాలం కొనసాగే సూచనకలదని విలేకరులన్నారు. విద్యార్థులు సంక్షిప్తంగా సామరస్యంతో మెలగాలని అన్నారు.

కేంద్రప్రభుత్వం ద్వంద్వ వైఖరి

శ్రీ గొతు లచ్చన్న విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఫిబ్రవరి 1— కేంద్ర ప్రభుత్వం ద్వంద వైఖరిని అవలంబించడం ద్వారా ప్రజలను మోసపుచ్చుతాందని ఆంధ్ర కేంద్ర రాష్ట్రావరణ సమితి ప్రెసిడియమ్ సభ్యుడు శ్రీ గొతు లచ్చన్న హెచ్చరించారు.

అయిన నిన్న ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ ఆంధ్రలో బందకారహింసగా జరుగుతున్న అరెస్టులను, ముఖ్యంగా శ్రీ జి. వి. కొండయ్య, శ్రీ కోటనాథ్రి, శ్రీ మల్లిఖార్జునరావు, డాక్టర్ కృష్ణచంద్ర ప్రభృతుల అరెస్టులను అయినఖండించారు.

ఒక వైపున కర్నూలుకు రాష్ట్రపతి కుమారుడు శ్రీ శంకరగిరిని, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని పంపుతూనే మరొక వైపున కేంద్ర ప్రభుత్వం ఒక పక్షం ప్రకారం కొన్నిటిని జరిపించడాన్ని అయిన విమర్శించారు.

ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించగలమన్న విశ్వాసం ఉద్యమంలో పాల్గొంటున్న వారందరికి కలదని, అందువల్ల వారు ఉద్యమంనుంచి వెనుకకు పోరాదని శ్రీ లచ్చన్న చెప్పారు.

ఉద్యమంనుంచి ఎవరైనా తప్పుకొన్న పక్షంలో వారిని ఆంధ్రుల ప్రథమ శత్రువుగా పరిగణించగలమని అయిన హెచ్చరించారు.

సిండికేట్ బ్యాంకిలో ప్రధాని చిత్రపటం తొలగింపు

సిండికేట్ బ్యాంకిలోని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చిత్రపటాన్ని తొలగించి తగులబెట్టారు.

టి. గూడూరులో బహిరంగసభ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఫిబ్రవరి 1—రాత్రి నెల్లూరు జిల్లా తోటపల్లిగూడూరులో మాజీ శాసన సభ్యులు శ్రీ వేమారెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన గొప్ప బహిరంగసభ జరిగినది.

సభలో శాసనసభ్యులు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి, శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, వెంకటగిరి ఎం. ఎల్. ఎ. శ్రీ ఓరేపల్లి వెంకటసుబ్బారావు, ఓర్వాడి నాయకులు శ్రీ వెంకయ్యనాయుడు, శ్రీ రేపాల లక్ష్మీనరసారెడ్డి, శ్రీమతి రేపాల దమయంతీదేవి ప్రభృతులు ప్రజాఉద్యమం విస్తృతి కోరుతూ ప్రసంగించారు.

నిరాహారదీక్షలు

కావలిలో కూడా పెద్ద బహిరంగసభ జరిగినది.

కావలిలో నిన్నటి నుంచి మహిళా మండలి సభ్యులు 25 మంది ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతూ నిరాహారదీక్షలను ప్రారంభించారు.

మొగల్‌రాజపురంలో నేడే బహిరంగసభ

విజయవాడ, ఫిబ్రవరి 1— మొగల్‌రాజపురం, శాంతినగరం కార్యావరణ సమితి ఆధ్వర్యాన రెండవ తేదీ రాత్రి ఏడు గంటలకు రాష్ట్రోద్యమం సందర్భంగా మొగల్‌రాజపురం జమ్మిచెట్టు వద్ద గొప్ప బహిరంగ సభ జరుగుతుంది.

సభలో శ్రీ వి. వి. సుబ్బారెడ్డి, జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, శాసనసభ్యులు సర్వశ్రీ వసుమోలు వెంకటరావు, అక్కినేని భాస్కరరావు, వసంత నాగేశ్వరరావు, మాంటిస్సోరి మహిళా కాలేజి ప్రిన్సిపాల్ శ్రీమతి పి. కోటేశ్వరమ్మ, అడ్వొకేట్ శ్రీమతి మల్లి కాంత, సర్వశ్రీ కోనేరు రంగారావు, దోర్భల రాధాకృష్ణమూర్తి, యార్లగడ్డ రాజగోపాలరావు, డాక్టర్ తుప్పలపాటి వెంకటరత్నం ప్రభృతులు ప్రసంగిస్తారు.

జగ్గయ్యపేటలో పెక్కు సంస్థలవారి ప్రదర్శనలు

—ప్రత్యేక ఆంధ్రను కోరుతూ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 1— మొన్న కృష్ణాజిల్లా జగ్గయ్యపేట పద్మశాలీ చేనేత పారిశ్రామిక సంఘంవారు, పద్మశాలీ యువజన సంఘంవారు, జగ్గయ్యపేట పద్మశాలీ సంఘంవారు ఊరేగింపు జరిపి, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావలెనని కోరుతూ సామూహిక నిరాహారదీక్ష చేశారు.

జగ్గయ్యపేట ఆంధ్రసేనవారు ఊరేగింపు జరిపారు. క్లబ్బులో శ్రీ కొమరగిరి కృష్ణ మోహనరావు అధ్యక్షతన సభ జరిపారు. పంచాయతీ సర్పంచ్ శ్రీ సామినేని విశ్వనాథం, శ్రీయుతులు కె. పార్థసారథి, పీరుగొండ గోపాలరావు, దూళిపాళ్ల వెంకటేశ్వర్లు, చిల్లకంటి పూర్ణచంద్రరావు, కలవకుంట్ల మల్లికార్జునరావు సభలో ప్రసంగించారు.

పలుచోట్ల జైఆంధ్ర పతాకాలను ఆవిష్కరించారు.

ముక్తిబాహినివారు సురోక ఊరేగింపు జరిపారు. పలుచోట్ల జైఆంధ్ర పతాకాలను ఆవిష్కరించారు.

అంతకుముందు రోజున జగ్గయ్యపేట క్లాత్ మార్చంట్సు అసోసియేషన్ సభ్యులు 17 మంది, వారి దుకాణాలలో వున్న సుమారు 12 మంది ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కావలెనంటూ సామూహిక నిరాహార దీక్ష చేశారు. ఊరేగింపు జరిపారు.

స్థానిక గ్రాడ్యుయేట్సు అసోసియేషన్ వారు ఎట్టలంలో మౌనంగా ఊరేగింపు జరిపారు.

కృష్ణాలో జరిగిన సభకు డాక్టరు ఏ. వి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. సభలో సర్వశ్రీ వి. విశ్వేశ్వరయ్య, ఎం. జనార్దనరావు, రమేష్‌చంద్రబాబారి, ఎ. శ్రీ రాములు, రామారావు, గోసుగుంట్ల నాగేశ్వరరావు, సీతారామయ్య, శ్రీవత్సవ, కలవకుంట్ల కాయిదాన తదితరులు ప్రసంగించారు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం వెంటనే ఏర్పరచవలెనంటు ఉపన్యసించారు.

ముక్తిబాహినివారు రాత్రి కొవ్వొత్తుల ఊరేగింపు జరిపి ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కావలెనంటు నినాదాలు చేశారు.

"టీచర్లు సమ్మెలో పాల్గొనాలి"

శాసనమండలి సభ్యుడు శ్రీ కోటేశ్వరరావు విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 1—రాష్ట్రపతి పాలన ప్రకటన తర్వాతనే రాష్ట్రంలోని విద్యాలయాలు పునఃప్రారంభించడం, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాలలకు హాజరు కావడం జరుగుతుందని, అంతవరకు ఈ సమ్మె ఉధృతంగా ఉండవచ్చని, ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ప్రాథమిక పాఠశాలలుంచి, కళాశాలవరకు ఎవిచేయనున్న ఉపాధ్యాయులెల్లరు సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని శాసనమండలి సభ్యులు, ఆంధ్ర యూనివర్శిటీ సిండికేట్ మెంబరు శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు నేడొక ప్రకటనలో కోరారు.

శనివారంనాడు విజయవాడలో హోటళ్ళ హర్తాళ్

విజయవాడ, ఫిబ్రవరి 1— ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రోద్యమాన్ని బలపరుస్తూ 3.2.73 శనివారం విజయవాడలోని హోటళ్ళన్నీ కాపీ, భోజనాలతో సహా బంద్ జరుపుతారని, పి. ఆర్. పి. దురంతాలను విరమిస్తూ అందరూ హోటల్‌లో మంచి అదే రోజు ఉదయం 9.30 గంటలకు మౌనంగా ఊరేగింపు జరుపుతారని హోటల్ ఓనర్సు అసోసియేషన్‌వారు తెలుపుతున్నారు.

ఈ బంద్‌లో విజయవాడలోని హోటళ్ళన్నీ పాల్గొని ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రోద్యమాన్ని బలపరచవలసినదిగా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె. బ్రహ్మయ్య కోరుతున్నారు.

పురోహితుల నిరశన దీక్ష

పార్వతీపురం, ఫిబ్రవరి 1—12 మంది ప్రముఖ పురోహితులు ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని కోరుతూ ఇక్కడి ఎన్. జి. ఓ. హోం వద్ద రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. రుద్రాభిషేకం జరిగింది. ఉపనిషత్తులు పఠించారు. శ్రీయుతులు వేమకోటి నీలకంఠశర్మ, కర్రా లక్ష్మీనరసింహం, ఆర్య సోమయాజుల ఉమామహేశ్వరశర్మ, అయ్యగారి కామేశ్వరరావు, బాగవతార్, వేమకోటి కృష్ణమూర్తి, ఆరవెల్లి వెంకటరమణశర్మ, అయ్యగారి కామేశ్వరశర్మ, పాకాల సూర్యనారాయణ, అవిధుల కామేశ్వరరావు, తట అంజనేయశర్మ, వేమకోటి రామం, సరిపల్లి సుబ్బారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విజయనగరంలో ఉచిత చికిత్సాకేంద్రం

విజయనగరం, ఫిబ్రవరి 1— స్థానిక కార్యావరణ సంఘం నిర్వహిస్తున్న ఉచిత చికిత్సాకేంద్రంలో జనవరి 29 వతేదీన ఆరువందలమంది రోగులకు చికిత్సచేశారు. డాక్టర్ ఎన్. టి. ఎస్. యాజులు, డాక్టర్ డి.ఎం. దేశాయి, డాక్టర్ పై. నాయుడు, డాక్టర్ పి. విశ్వనాథం, డాక్టర్ జి. బాబూరావు, డాక్టర్ ఎం. పరోజని, డాక్టర్ వి. సాంబశివరావు రోగులకు చికిత్స చేస్తున్నారు. పెద్దేపల్లి మెడికల్ ప్రాక్టిషనర్లు, కెమిస్టులు, మెడికల్ రిప్రెజెంటేటివ్‌లు, రోటరీ, లయన్స్‌క్లబ్‌లు, జూనియర్ ఛాంబర్ ఈ చికిత్సా కేంద్రానికి సహాయం చేస్తున్నారు.

"చిన్న రాష్ట్రాలు ఐక్యతకు మరింత తోడ్పడగలవు"

నరసరావుపేటసభలో శ్రీ రంగా వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసారావుపేట, ఫిబ్రవరి 1— ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం వస్తుందనే నేను నమ్ముతున్నాను. రేపు తెలుగు రాష్ట్రాలు ఏర్పడితే ఇద్దరం బాగుపడతాము. రాష్ట్రాన్ని సాధించే వరకు ప్రజలు ఓపికతో పోరాడాలి" అని అదార్యరంగా మొన్న ఇక్కడ జరిగిన సభలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

సభకు ఆంధ్ర శాసనసభ మాజీ స్పీకరు శ్రీ నల్లపాటి వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు.

ఆదార్యరంగా రాకను పురస్కరించుకుని ఆంధ్రోద్యమ నిర్వాహకులు ఏర్పాటు చేసిన సభకు నాలుగు వేలమంది ప్రజలు హాజరయ్యారు.

శ్రీ రంగా తమ ఉపన్యాసంలో తెలంగాణావారితో సహా ఇతరప్రాంతాల ప్రజలు విడిపోవాలని కోరుతున్నారని చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "ఆంధ్రులకు ఓపిక తక్కువ. మనకు వచ్చిన రాష్ట్రాన్ని పోగొట్టుకొన్నాము. మాటోటి వాళ్ళు పెత్తనం చేయడం ఇష్టంలేక మీదు మమ్ములను త్రోసివేశారు. ఇందిరా గాంధిని విమర్శించడం అనవసరం. మధ్యంతరం ఎన్నికలలో ఆంధ్ర ప్రాంతంలో మాలాంటి వారందరిని ఓడించారు. తెలంగాణా ప్రజలు ఇందిరాగాంధిని చిత్రు చేశారు. తెలంగాణా నాయకులు ఢిల్లీ ప్రభుత్వానికి లొంబ్దారు.

ఇప్పుడు ఎన్నికలు పెడితే మనమే గెలుస్తాము కాని ఢిల్లీవారి మాయలో పడకుండా చూచుకోవాలి. ఆ విషయం చెప్పడానికే నేను వచ్చాను.

శ్రీ రంగా తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పరచడంలో తప్పులేదని, చీలికలు తరువాత బాగుంటాయి. అప్పుడు రాష్ట్రాలకు లోగడ కన్నా ఎక్కువ నిధులు, సహాయం లభిస్తున్నవని, చిన్న రాష్ట్రాలుగా వున్నప్పుడే అభివృద్ధికి ఐక్యతకు వీలుపడుతుందన్నారు.

హింసాయుత కార్యక్రమం జరగకుండా మహాత్ముడు చూపిన రీతిలో నిరాహారదీక్షలు నిరవధికంగా కొనసాగించాలని, ప్రాణాలకు, ఆస్తులకు నష్టం జరగకుండా ప్రభుత్వాన్ని దిగ్బంధనం చేయాలని శ్రీ రంగా కోరారు.

తొలుత శ్రీ కాశీరామారావు, శ్రీ కె. రోశయ్య ప్రసంగించారు.

శ్రీ ఎమ్. ఎ. చౌదరి అభినందనలతో సభ ముగిసింది.

శ్రీ రంగా స్థానిక బార్ అసోసియేషన్ సమావేశంలో ప్రసంగిస్తూ, న్యాయవాదులు ఉద్యమంలో పాల్గొంటున్నందుకు అభినందించారు.

రాష్ట్ర విభజనను కోరుతూ ఆందోళనలో భాగంగా రిలే నిరాహారదీక్షలు సాగుతున్నవి. బ్యాంకులను మంగళ, గురు, శనివారాలలో మూసివుంచాలనే విభజన వాదులు కోర్కెపై బ్యాంకులు మూసివేస్తున్నారు. ప్రభుత్వోద్యోగులకు సహాయపడడానికి విరాళాలు వసూలు చేస్తున్నారు.

విజయవాడ డివిజన్‌లో రైల్వే ఆస్తికి నష్టం

అధికారుల ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 1— ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రోద్యమం పలితంగా దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లో రైళ్ళకు ముప్పువాటిల్లచేసే ప్రయత్నాలు మితిమీరిపోయినట్లు పేర్కొంటూ రైల్వే అధికారులు ఒక ప్రకటన చేశారు.

ప్రత్యేక రాష్ట్ర ఉద్యమకారుడుగా చెప్పబడుతున్న వారు రైల్వేలైను, ఆస్తులు, రైల్వే ఉద్యోగులపై ఇటీవలి నెలలో జరిపిన దాడులవల్ల రైల్వే ఆస్తులకు రైల్వేకు వచ్చే ఆదాయానికి చాలనష్టం వాటిల్లినట్టు వారు పేర్కొన్నారు.

రైల్వే శాఖకు నష్టం కలిగించడానికి ఇంతవరకు 198 ప్రయత్నాలు జరిగాయని వారు తెలుపుతూ వాటి వివరాలను ప్రస్తావించారు.

ఉద్యమకారులు జరిపిన దాడులలో ద్యూటీలో వున్న ఉద్యోగులు ముఖ్యంగా కాపలా వున్నవారు గాయాలకు లోనుకావడం, బెదిరింపులకు గురుకావడం జరిగిందన్నారు. రైల్వే సిబ్బంది ఉద్యమకారులవల్ల ఎన్ని నష్టములకు లోనైనప్పటికి రైల్వే ఆస్తులను పరిరక్షించడంలో అప్రమత్తతతో వ్యవహరించి, తమ కర్తవ్యాన్ని సమర్థంగా నిర్వహించిందన్నారు.

ఆఫీసు ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీరు,

పి.డబ్ల్యు.డి. (ఆర్ & బి) నేషనల్ హైవేస్, గుంటూరు

ఆర్.సి. నెం. 306/70-2-D, 6-1-73

చిట్ టెండరు నోటీసు నెం. 13/72-73

Dt. 9—12—72 కు సవరణ నెం. 1

1. పైనత



నిర్యాణము

లట్టిపేట కాపురస్తులు

కొండ జాన్ విక్టరుగారు

జనవం : 8-3-1920
మరణం : 1-2-1973

ది. 1-2-1973 తేదీ ఉదయము 4-50 గంటలకు పరమపదించినారని తెలియజేయుటకు విచారించుచున్నాము.

ప్రార్థన సమావేశము ది. 3—2—73 సాయంత్రము లట్టిపేటలో జరుపబడునని తెలియపర్చడమయినది.

ఇట్లు,
సోదరి : లిల్లి విజయము
సోదరులు : కొండా జేమ్సు క్రిష్టఫరు, కొండా జ్ఞానశేఖరు, కొండా జయకరు.

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక చదవండి.

చూడండి.. చక్కని హాస్యరస భరిత చిత్రం!
యస్.వి.యస్. ఫిలిం స్ సమర్పించు
డబ్బుకులోకం దాసోహం
నిర్మాత: యమ్ జగన్నాథరావు దర్శకత్వం: డి. యోగానంద్



ఆంధ్రా: తారకరామ రిలీజ్

రాజమండ్రిలో రైల్వే ఆఫీసుముందు పికెటింగ్- ఎనిమిదిమంది మహిళల అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, ఫిబ్రవరి 1—రాజమండ్రిలో 144 వ సెక్షన్‌ను ఉల్లంఘించి నిన్న రైల్వేస్ అసిస్టెంట్ ట్రాఫిక్ సూపరింటెండెంట్ ఆఫీసు ముందు పికెటింగ్ చేసినందుకు పోలీసులు లొమ్మిది మంది మహిళలను అరెస్టుచేశారు.

అరెస్టు అయినవారి పేర్లు: శ్రీమతులు అద్దేపల్లి వివేకానందదేవి, తంగిరాల సత్యలక్ష్మిదేవి, దొడ్లా విజయలక్ష్మి, పేరిపాలి త్రివేణమ్మ, సంకుమర్రు అదిలక్ష్మి, గూడూరి నాగరత్నం, నండూరి రాజ్యలక్ష్మి ప్రభృతులను అరెస్టుచేశారు.

అరెస్టు అయిన వారందరిని సెకండ్ అడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. శ్రీమతి అద్దేపల్లి వివేకానందాదేవి అరెస్టుకాగానే పత్రికలవారితో మాట్లాడుతూ కేంద్రం మొండి పట్టుపట్టి అవలంబిస్తున్నందువల్ల, ఆంధ్రప్రజల కోర్కెను కేంద్రం వినకపోవడంవల్ల మహిళలు బయటకువచ్చి 144 వ సెక్షన్‌ను ఉల్లంఘించడం ద్వారాను, పికెటింగ్ చేయడం ద్వారాను తమ నిరసన తెలుపుతున్నారని అన్నారు.

మంగళవారంనాడు 30 మంది అరెస్టు

గత ఆదివారంనాడు రాజమండ్రిలో పోలీసు కాల్పులకు దారితీసిన సంఘటనలను పురస్కరించుకొని అనుమానంపై పోలీసులు మొన్న 30 మందిని అరెస్టుచేశారు.

జనసంఘ్ మాజీ అధ్యక్షుని విజ్ఞప్తి

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం, పాలించే పక్షానికి మోసపోవలదని కాంగ్రెసు కార్యావరణ సమితికి జనసంఘ్ మాజీ అధ్యక్షుడు శ్రీ అవసరాల రామారావు విజ్ఞప్తి చేశారు.

ఆయన నిన్న ఒక ప్రకటన చేస్తూ కాంగ్రెసు కార్యావరణ సమితి ఈ విషయంలో జాగరూకతతో వ్యవహరించవలసిన ఆవశ్యకతను వ్యక్తం చేశారు.

పోలీసు కాల్పులను సంస్థా కాంగ్రెసు ఖండన

రాజమండ్రిలో గత ఆదివారం జరిగిన పోలీసుకాల్పులను సంస్థా కాంగ్రెసు పట్టణ శాఖ ఖండించింది.

ఆంధ్రోద్యమానికి మద్దతుగా ఇతర రాష్ట్రాలలో కూడా ఆందోళనకు సన్నాహాలు చేయాలని ఆ కమిటీ కోరింది.

సమ్మె కొనసాగింపుకు ఫారెస్టురేంజి ఆఫీసర్ల నిర్ణయం

ఆంధ్ర ఫారెస్టురేంజి ఆఫీసర్ల మొన్న ఇక్కడ శ్రీ జి. ఎస్. ఎస్. మూర్తి అధ్యక్షతన సమావేశమై విరవధికంగా సమ్మె చేయడానికి నిర్ణయించారు.

అంధ్రప్రదేశ్ స్టేట్ ఫారెస్టు రేంజర్స్ అసోసియేషన్‌తో సంబంధాలు తెగతెంపులు చేసుకొనాలని కూడా వారు నిర్ణయించారు.

రాజమండ్రి మున్సిపల్ ఉద్యోగుల నిర్ణయం

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడే వరకు సమ్మె కొనసాగించాలని రాజమండ్రి మున్సిపల్ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి నిర్ణయించింది.

ఆంధ్రసేన సమావేశం

ఆంధ్రసేన అత్యవసర సమావేశం శ్రీ వి.ఎస్. రైసులు అధ్యక్షతన జరిగింది. ఆ సమావేశం ఆదివారంనాడు జరిగినపోలీసు కాల్పులను ఖండించింది. పోలీసు కాల్పులలో మరణించిన శ్రీ బొజ్జా సూర్యప్రకాశరావు కుటుంబానికి 116 రూపాయలు విరాళ మివ్వాలని కూడా ఈ సమావేశం నిర్ణయించింది.

మార్కెట్సు కమిటి సమావేశం

నిటీ మార్కెట్సుకమిటి మొన్న శ్రీ వై. రామన్ అధ్యక్షతన సమావేశమై గత ఆదివారంనాడు రాజమండ్రిలోను ఇతర పట్టణాలలోను జరిగిన పోలీసు కాల్పులను ఖండించింది.

ప్రస్తుతం ఆంధ్రలో ఎర్పడికి రేపబ్రతుకువిధే బాధ్యత అని ఆ కమిటీ నిర్ణయించింది.

రాష్ట్ర సమైక్యతను కాపాడడానికి అన్ని రంగాలలోను ఆంధ్ర, తెలంగాణాలమధ్య 2:1 నిష్పత్తిని అమలుపరచడం తప్ప వేరే మార్గం లేదని ఆ కమిటీ పేర్కొన్నది.

నియమాలు శాంతి నిర్వహణకు ఈ కమిటీ హర్షం వెలిబుచ్చింది.

సృష్టిలోని సౌందర్యాలు తెలుగులోని తీయదనాలు కలబోసిన చిత్రం!

పద్మశ్రీ పిక్చర్స్
కోడికు కోడలు
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: వి. వెంకటేశ్వర్లు బి.ఏ. దర్శకుడు: పి. పుల్లయ్య బి.ఏ., మాటలు పాటలు: ఆత్రేయ. సంగీతం: కె. వి. మహాదేవన్ ప్రొఫిలిస్
VEEKAY

ఊరికి ఉపకారి ఊరికి ఉపకారి ఊరికి ఉపకారి

ఆంధ్రోద్యమంలో
అసువులు బాసిన
అమర వీరులకు
ఇదే.... మా శ్రద్ధాంజలి

సుందరం మూవీస్
మద్రాసు-17



ఊరికి ఉపకారి ఊరికి ఉపకారి ఊరికి ఉపకారి

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao